

నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
2004-2026



ఆదివారం 28-06-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 82 రూ॥ 6.00








# ఈ తరమా... తెలంగాణ చరిత్ర తెలుకో!

## తెలంగాణ తెచ్చిన కేసీఆర్ తెలంగాణ ను ఎలా మార్చారో తెలుసుకో

## అరవై ఏళ్ల తెలంగాణ పడిన బాధలు తెలుసుకో







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- అరవై ఏళ్లలో జరిగిన మోసం తెలుసుకో.
- అరవై ఏళ్ళు తెలంగాణ అనుభవించిన కష్టం తెలుసుకో..
- నిన్నటి తరానికి జరిగిన మోసం తెలుసుకో.
- తెలంగాణ, ఆంధ్ర ఎలా కలిశాయో తెలుసుకో..
- తెలంగాణ, ఆంధ్ర ఎందుకు కలిశాయో తెలుసుకో..
- మద్రాస్ నుంచి ఆంధ్ర ఎందుకు విడిపోయిందో తెలుసుకో
- తెలంగాణ తో కలిసి ఎన్ని దుర్మార్గాలు చేశారో తెలుసుకో..
- అమాయక తెలంగాణ ప్రజలను ఆంధ్ర పాలకులు ఎలా వంచించారో తెలుసుకో
- తెలంగాణ యాస మీద ఎలా అక్షర దాడి చేశారో తెలుసుకో.
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ఎలా అవహేళన చేసేవరో తెలుసుకో..
- తెలంగాణ రాకముందు బతుకులు ఎలా ఉండేవో తెలుసుకో.
- నీ చరిత్ర నువ్వు తెలుసుకో..
- తెలంగాణ ఆత్మ గౌరవం గుండెల్లో నింపుకో.






- తెలంగాణ ఎలా వచ్చిందో తెలుసుకో
- తెలంగాణ కోసం ఎంత మంది త్యాగాలు చేశారో తెలుసుకో





హైదరాబాద్, నేటిధాత్రి:

అణచి వేయాలనుకున్న వాడు చరిత్రలో నిజాలు చెరిపేస్తారు. పాలించాలనుకున్న వారు చరిత్రకుకొత్త భాష్యం చెబుతారు. తరతరాలకు చరిత్ర తెలిసేలా నిక్షిప్తంచేస్తారు. ఇది రాజుల కాలం నాటి కథ కాదు. మన దేశలో, ప్రజాస్వామ్యం పరిఢమిల్లుతున్న సమయంలో జరిగింది. తెలంగాణ చరిత్రకు నిజం లేకుండా చేయాలనుకున్నారు. అసలు తెలంగాణకు చరిత్రే లేకుండా చేయాలనుకున్నారు. తెలంగాణకు చరిత్ర వుంటే, ఎన్నటికైనా మోసమే అనుకున్నారు. తెలంగాణ అనే పదమే నిషేదిస్తే చాలు. భవిష్యత్తు తరాలు మర్చిపోతారని అనుకున్నారు. పిల్లిని కూడా గదిలో బందించి, హింసిస్తే పులి అవుతుందన్న నిజం తెలిసినా, తెలంగాణను అరవై ఏళ్లు గోస పెట్టారు. తెలంగాణ వారికి నోరు లేకుండా చేద్దామనుకున్నారు. తెలంగాణ వారిని అడుగడుగడునా అవమానిస్తూ పోయారు. కాని తెలంగాణ అంటేనే ఓ అగ్ని కణం అనేది మర్చిపోయారు.

ఆ అగ్నికణం ఎప్పటికైనా ఆదిపత్యాన్ని దహిస్తుందన్న సంగతి మర్చిపోయి హింసించారు. మలి దశ తెలంగాణలో తిరుగుబాటు పద్నాలుగేళ్లపాటు నిరంతరం సాగింది. అచ్చంగా దేశ స్వాతంత్ర్యోద్యం సాగినట్లు సాగింది. 1857 నుంచి 1947 వరకు సాగిన దేశ స్వాతంత్ర్య సమరంలో 1915 నుంచి 1947 వరకు జరిగిన పోరాటం ఒక చరిత్ర. అలాగే కేసిఆర్ నేతృత్వంలో 2001 నుంచి 2014 వరకు సాగిన ఉద్యమ చరిత్ర ఒక సంచనలం. గాంధీ మహాత్ముడు ఇండియాకు రాకముందు నుంచి దేశ స్వాతంత్ర్య పోరాటం విస్తృతంగానే సాగింది. కాని అది నిరంతరం జరగలేదు. అలాగే 1956లో తెలంగాణ, ఆంధ్రా కలిసిన తర్వాత అనేక ఉద్యమాలు వచ్చాయి. పోరాటాలు సాగాయి. ఎంతో ఉవ్వెత్తున సాగిన ఉద్యమాలున్నాయి. పోలీసుల కాల్పుల్లో 396 మంది ఉద్యమకారులు చనిపోయిన ఉద్యమ రోజులున్నాయి.

## తెలంగాణ వచ్చిన తరువాత కేసీఆర్ చేసిన అభివృద్ధి




కాని తెలంగాణ రాలేదు. కాని కేసిఆర్ తెలంగాణ జెండా ఎత్తుకున్న తర్వాత వెనుదితిరిగి చూడలేదు. జై తెలంగాణ అనే మాట వినిపించని రోజు లేదు. సరిగ్గా మహాత్మాగాంధీ చేసిన అహింసాయుత తెలంగాణ ఉద్యమాన్ని కేసిఆర్ నడిపించారు. తెలంగాణ సాదించారు. ఇది తెలంగాణ మలి దశలో కేసిఆర్ మూలంగా వచ్చిన విజయం. అయితే దీనికి పూర్వం తెలంగాణ, ఆంద్ర కలిసే సమయంలో ఏం జరిగింది? కలిసిన తర్వాత ఏం జరిగింది? అనేది ఈ తరానికే కారు, వచ్చే తరతరాలకు కూడా తెలియాలి. అప్పుడే తెలంగాన అస్ధిత్వభావన మరింత బలపడుతుంది. ఆత్మాభిమానం అనేది తెలంగాణకు ఎంత అవసరమో తెలుస్తుంది. తెలంగాణ అంటే ఏమిటో తెలుస్తుంది. అది 1953. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలి సార్వత్రిక ఎన్నికలు జరిగి ఏడాది కాలం మాత్రమే అవుతుంది. ఆంద్రా ప్రాంతమంతా బిట్రీష్ పాలనలో వుంది. మద్రాసు ప్రెసిడెన్సీలో బాగమై వుంది. దాంతో రాజకీయానికి పెద్ద ప్రాదాన్యత లేదు. కాని దేశ స్వాతంత్రోద్యమ సమయంలో కొంత మంది నాయకులు వెలుగులోకి వచ్చారు. అలా టంగుటూరు ప్రకాశం వంటి వాళ్లు నాయకులుగా ఎదిగారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. మద్రాసులో భాగం కావడంతో ఆంద్రా నాయకుల పెత్తనం సాగడం లేదు. దేశానికి చివరి గరర్నర్ జనరల్‌గా పనిచేసిన ఏకైక భారతీయడైన రాజాజీ మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. పదే పదే ఆంద్రులు పాలనలో చికాకులు తెస్తున్నారు. ఇదే సమయంలో తాము తమిళులతో కలిసి వుండలేమని, మాకు ప్రత్యేక ఆంధ్రా రాష్ట్రం కావాలని డిమాండ్ చేశారు. పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేపట్టారు. అప్పుడే దేశ స్వాతంత్ర్యం వచ్చిన సందర్భం కావడంతో ప్రజల కోరికను మన్నించాలన్న సదుద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఆంద్రా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. చిన్న రాష్ట్రాల ఏర్పాటు వల్ల పాలన ప్రజలకు చేరువలో వుంటుందని రాజ్యాంగంలో పేర్కొన్న కొద్ది కాలానికే ఆ డిమాండ్ రావడంతో కేంద్రం అంగీకరించింది. ఆంద్రా రాష్ట్రం ఏర్పాటైంది. ఆంద్రుల కోరిక మద్రాసుతో కూడిన ఆంద్రా కావాలని కోరారు. దానికి మద్రాసు సిఎం.రాజాజీకి కోపం వచ్చింది. రాత్రికి రాత్రే ఆంద్రా నాయకులు, రాష్ట్రం విడిచి పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. కోటిన్న రూపాయల లోటు బడ్జెట్‌తో ఆంద్రా ప్రభుత్వం ఏర్పాటైంది. రాజదాని కూడా లేకుండా రాష్ట్రం వచ్చింది. కర్నూలులో రాజదాని ఏర్పాటు చేసుకున్నారు. కాని అక్కడ సెక్రెటరియేట్ ఏర్పాటుకు కనీసం బిల్డింగ్ లేదు. అసెంబ్లీ భననం లేదు. మొత్తం ప్రభుత్వం అంతా డేరాలు వేసుకొని వరిపాలన సాగించింది. రాష్ట్రం గడిచే పరిస్ధితి కనిపించడం లేదు. ఉద్యోగుల జీతాలు కూడా అందించే పరిస్దితి లేదు. ఆ సమయంలో ఆంద్రా ప్రభుత్వం కేంద్ర వద్ద 13 కోట్ల రూపాయల అప్పు చేసింది. మరింత అప్పు అంటే ఒక్క రూపాయి కూడా ఇచ్చేది లేదని కేంద్రం ఆంద్రా ప్రభుత్వానికి తేల్చి చెప్పింది. రూపాయి పుట్టే పరిస్దితి కనిపించడం లేదు. ఇదే సమయంలో తెలంగాణ ప్రభుత్వ పెద్దలను కలిసి, మీరు, మేము తెలుగు ప్రజలమే..మన బాష ఒకటే. మనమంతా ఆంధ్రులమే..కలిసిపోదాం..అని నీలం సంజీవరెడ్డి లాంటి వారు ప్రతిపాదనలు పెట్టారు. అప్పటికే కేంద్రలో బాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మొదటి కమిటీ వేసింది. ఇదే మంచి తరుణం అనుకొని ఆంద్రా నాయకులు, తెలంగాణ నాయకులతో కలిసి ఒక ఒప్పందం కుదుర్చుకో వాలనుకున్నారు. కేంద్రానికి ఈ విషయాన్ని వెల్లడించారు. కలిసిపోతామనుకుంటే మాకేమీ అభ్యంతరం లేదని డిల్లీ పెద్దలు చెప్పడం జరిగింది. అప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై 8 సంవత్సరాలైంది. 1948 నుంచి 1952 వరకు మిల్ట్రీ పాలనలో వున్నా, తెలంగాణకు ముఖ్యమంత్రి వున్నారు. 1952లో ఎన్నికలు జరిగిన తర్వాత బూర్గులు రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం కొనసాగుతోంది. దేశంలోనే తెలంగాణ మిగులు రాష్ట్రంగా వుంది. దేశంలో మిగులు రాష్ట్రంగా వున్న ఏకైక రాష్ట్రం తెలంగాణతో కలిస్తే, మన ఆర్ధిక ఇబ్బందులు తొలగిపోతాయి. హైదరాబాద్ లాంటి ప్రాంత ఆదాయం ఆంద్రాకు ఉపయోగపడుతుంది. ఎందుకంటే హైదరాబాద్ అప్పటికే పెద్ద పారిశ్రామిక నగరం. హైదరాబాద్ చుట్టూ కొన్ని వందల పరిశ్రమలు వుండేవి. వాటి ద్వారా ఆదాయం పెద్దఎత్తున సమకూరేది. దానిపై కన్నేసిన ఆంద్ర నాయకులు కలిసిపోదామన్నారు. తెలంగాణ,ఆంద్రా అని పేరు ఖరారు చేశారు. కాని డిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చే సరికి ఆంద్ర ప్రదేశ్ అన్నారు. ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు స్ధానంలో నీలం సంజీవరెడ్డి సిఎం. అయ్యారు. తెలంగాణను హస్తగతం చేసుకున్నారు.. ఇక అక్కడి నుంచి తెలంగాణకు గోస మొదలైంది. నిజాల కాలంలో పెనం మీద వుంటే, ఆంద్రాతో కలిసిన తర్వాత తెలంగాణ పొయ్యిలో పడ్డట్టు అయ్యింది. ఆంద్రా ప్రాంతానికి ఎమ్మెల్యేలు ఎక్కువగా వుండడంతో, తెలంగాణ మీద పెత్తనం మొదలు పెట్టారు. అణచి వేత ప్రారంభించారు. తెలంగాణ నాయకులను ద్వితీయ శ్రేణి నాయకులుగా చూడడం మొదలు పెట్టారు. పనికి రాని పదవులు తెలంగాణ వారికి ఇస్తూ, ఆర్ధికపరమైన శాఖలను ఆంద్రా నాయకులకు కట్టపెడుతూ, ఆంద్రాను అభివృద్ధి చేసుకుంటూ వెళ్లారు. తెలంగాణకు ఇబ్బందులకు గురి చేస్తూ వచ్చారు. ఒక దశలో తెలంగాణ, ఆంద్రా కలిసే నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం. అప్పటికి మా ఖజానలో మూడు కోట్లు వుండేది. అవి తెలంగాణకే ఖర్చు పెడతామన్నారు. ఆ మూడు కోట్లు ఎక్కడున్నాయి? అని తెలంగాణకు చెందిన ఓ నాయకుడు ప్రశ్నిస్తే, ఒక కోటు నా ఒంటి మీద వుంది. మరో కోటు మా ఇంటి పిండి ఆరేశారు. మరొకటి మాసిపోయి, దండెం మీద వేలాడుతోంది? అని అప్పటి సిఎం. బెజవాడ గోపాల్‌రెడ్డి సమాధానమిచ్చారు. అంతే తెలంగాణ అంటే వారికి ఎంత చులకన భావమో అర్ధం చేసుకోవచ్చు. చాలా తెలివిగా సమాదానం చెప్పానని బెజవాడ గోపాల్ రెడ్డి అనుకున్నాడు. ఆంద్రా ఎమ్మెల్యేలు అంతా అసెంబ్లీలో బల్లలు చర్చారు. తెలంగాణను నిండు అసెంబ్లీలో అవమానించారు. ఇలా అడుగడుగునా అవమానాలకు గురి చేస్తూ, ఆఖరుకు తెలంగాణ అభివృద్దిని పట్టించుకోవడం మానేశారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి





తెలంగాణను నిర్లక్ష్యం చేశారు. తెలంగాణను వేదించడం మొదలు పెట్టారు. తెలంగాణలో కాలువలు లేకున్నా, నీటి తీరువా వసూలు చేశారంటే తెలంగాణను ఎంత వేదించారో అర్ధం చేసుకోవచ్చు. ఇలాంటి ఘోరాలు అరవై ఏళ్ల పాటు సాగించారు. ఆ వివరాలు వరుసగా మీ నేటిద్రాత్రిలో ఈ తరానానికి తెలియజేసే ప్రయత్నం చేస్తాం. ఈ తరానికి తెలంగాణ ఆత్మ గౌరవం నింపుతాం.




# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

ఆదివారం 28-06-2026 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 82 రూ॥ 6.00






## సీషెల్స్ పర్యటనలో వృద్ధ తాబేలును చూడనున్న మోదీ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
హిందూ మహాసముద్ర ద్వీపం సీషెల్స్‌లో వచ్చే వారం ప్రధాని

08 లో




## వచ్చే ఏడాది ఆరంభంలో భారత్‌కు ట్రంప్

- ధృవీకరించిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- భారత్-యూఎస్ బంధం బలోపేతం అంటూ కితాబు

## హైదరాబాద్‌లో డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ



భారత్‌కు కృతజ్ఞతలు అంటూ ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి

వాషింగ్టన్, నేటిధాత్రి:
భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృతజ్ఞతలు

08 లో



## నేడు పల్స్ పోలియో కార్యక్రమం

చిన్నారులకు పోలియో చుక్కలకు ఏర్పాట్లు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం పల్స్

04 లో



## ఆర్టీసీ కార్మికుల హామీలను నెరవేరుస్తున్నాం

- వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం తగదు
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు

04 లో

## గోదావరి వరదలపై అప్రమత్తం కండి




అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశాలు

04 లో

# రాష్ట్రంలోని రోడ్లకు మహార్దశ







- హ్యామ్ రోడ్లకు నేడు సీఎం శంకుస్థాపన
- నల్లగొండ జిల్లా కనగల్‌లో నేడు శ్రీకారం

నల్లగొండ, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల రూపురేఖలను మార్చేలా ప్రభుత్వం భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతోంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) పద్ధతిలో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక రోడ్ల పనులకు 28న నల్లగొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.

రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ మెగా రోడ్డు ప్రాజెక్టు కోసం ప్రభుత్వం సుమారు రూ.13,006 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. దీని ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాంతాలను అనుసంధానిస్తూ వేగవంతమైన, సురక్షితమైన, అత్యాధునిక రవాణా సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,092 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 441 రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, వాణిజ్య పరంగా కీలకమైన మార్గాలను బలోపేతం చేసేందుకు ఈ నిధులను ఖర్చు చేయనున్నారు.

హ్యామ్ విధానంలో చేపట్టడం వల్ల పనులు అత్యంత నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తవుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ రహదారుల రూపకల్పన జరిగింది. కనగల్‌లో జరిగే ఈ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రులు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కానున్నారు. ఈ పనులు పూర్తయితే తెలంగాణలో మౌలిక వసతుల రంగం సరికొత్త మైలురాయిని అధిగమిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.



# నాలుగు జిల్లాల తలరాత మార్చే వెలిగొండ

### భూములు ఇచ్చిన రైతుల త్యాగం మరువలేనిది..



- నిర్వాసితులకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత
- తొలివిడతలో రూ.300 కోట్ల పరిహారం జమ
- 2027 నాటికి వెలిగొండ పూర్తి
- 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు..
- 23 లక్షల మందికి తాగునీరు
- మార్కాపురంలో సీఎం చంద్రబాబు

మార్కాపురం, నేటిధాత్రి:
నాలుగు జిల్లాల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే మహత్తర సాగునీటి ప్రాజెక్టు వెలిగొండ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం తమ భూములను త్యాగం చేసిన రైతుల సేవలను రాష్ట్రం ఎన్నటికీ మరచిపోదని అన్నారు. నిర్వాసితుల సంక్షేమం, పునరావాసం, సాగునీటి కల్పన.. ఈ మూడు అంశాలను సమాన

04 లో

# చినుకుల సాక్షిగా.. ప్రగతి అడుగులు!

### వర్షపు జల్లుల మధ్యే కూసుమంచి మండలంలో రూ.16.13 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి

కూసుమంచి, నేటిధాత్రి:
ఆకాశం నుంచి వర్షపు చినుకులు నేలను తాకుతున్నా.. వాతావరణం అనుకూలించకపోయినా లెక్కచేయకుండా గ్రామీణ రవాణా కష్టాలను తీర్చడమే ధ్యేయంగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం కూసుమంచి మండలంలో విస్తృతంగా పర్యటించారు. చిరుజల్లుల నడుమ దుబ్బతండా, లాల్‌సింగ్ తండా, జీళ్ళచెరువు గ్రామాల్లో మొత్తం రూ.16.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

**వానలు పడినా.. అభివృద్ధి పనులు ఆగవు**

ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. వర్షాకాలంలో తండాలు, పల్లె ప్రజలు బురద రోడ్లు, ఉధృతంగా ప్రవహించే వాగుల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడకుండా ఉండేందుకే ఈ పనులను అత్యవసరంగా మంజూరు చేయించామని తెలిపారు. వానలు పడుతున్నా ప్రజల కోసం అభివృద్ధి పనులు ఆపబోమని స్పష్టం చేసిన మంత్రి, అధికారులు నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోనే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

**రూ.16.13 కోట్లతో రోడ్లు.. వంతెనలు**

దుబ్బతండా గ్రామంలో జడ్పీ రోడ్డు గైగోల్లపల్లి నుంచి దుబ్బతండా వరకు రూ.2.10 కోట్లతో బీటీ రోడ్డు, జడ్పీ రోడ్డు నుంచి కొత్తూరు-ఎర్రగడ్డ తండా మీదుగా దుబ్బతండా వరకు రూ.4.50 కోట్లతో మరో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లాల్‌సింగ్ తండా నుంచి నేరేడువాయి వరకు రూ.2.03 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి, జీళ్ళచెరువు మీదుగా కొండాపురం--మోటాపురం ప్రధాన రహదారిపై రూ.7.50 కోట్ల వ్యయంతో రెండు వంతెనల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.



**పెద్ద ఎత్తున పాల్గొన్న అధికారులు**

మంత్రి పర్యటనలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమంతో పాటు... అభివృద్ధి కూడా ముఖ్యమే



- కేవలం సంక్షేమంతో అభివృద్ధిని సాధించలేం
- రోడ్లు, ఆస్పత్రులు, స్కూళ్లను అభివృద్ధి చేయాలి
- కులాల పేరుతో హాస్టళ్ల ఏర్పాటు సరికాదు
- కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇదే చేస్తున్నాం
- కేవలం బటన్ నొక్కితే వైకాపా గతేమయ్యిందో చూశాం
- అభివృద్ధిపై గ్రామస్థాయిలో జనసేన ఆధ్వర్యంలో చర్చ సాగాలి
- వైకాపా కుల రాజకీయాలతో భ్రష్టుపట్టించే యత్నం
- 11 సీట్లు వచ్చినా తిట్ల దండకం ఆపని వైకాపా నేతలు
- జనసేన నిర్మాణ సారథుల కార్యాచరణ సమావేశంలో పవన్

అమరావతి, నేటిధాత్రి:
ఒక్క సంక్షేమ పథకాలే కాదు.. అభివృద్ధి కూడా ముఖ్యమన్నది జనసేన విధానమని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి

04 లో

## రాజధానిలో రౌడీయిజం చేసే యత్నం

- అమరావతితో వీకేం పని వెళ్లారు?
- వైకాపా నేతల తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత

అమరావతి, నేటిధాత్రి:
వైసీపీ నేతలకు అమరావతిలో పర్యటించే నైతిక అర్హత లేదని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రైతులను

04 లో

# ముగ్గురు సీఎంలు ఏం మాట్లాడుకున్నారు?





- ఆ చీకటి ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పండి
- తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లేలా రేవంత్ నిర్ణయాలు
- మరోమారు విమర్శలు గుప్పించిన హరీష్ రావు

హైదరాబాద్, నేటిధాత్రి:
ఇటీవల కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చీకటి ఒప్పందాలు ఏంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో మూడు రాష్ట్రాల సీఎంలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురే కూర్చుని ఏం ఒప్పందాలు చేసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు.

తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఏపీలో గుండ్రేవుల ప్రాజెక్టులు కడతామంటుంటే మన ముఖ్యమంత్రి చారిత్రక ఒప్పందం అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులకు నీళ్లు ఇవ్వబోమని ట్రిబ్యునల్ చెప్తే, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాన్ని రానీయకుండా అడ్డుకున్నామని, కానీ ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రి తన శిష్యుడైన తెలంగాణ సీఎం అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును ముందుకు తెచ్చారని ఆరోపించారు.

ఆర్‌డీఎస్‌కు పక్కా నీటి కేటాయింపులపై ఏమైనా స్పష్టమైన హామీ వచ్చిందా అని ప్రశ్నిస్తూ, రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన లేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు.

ముఖ్యమంత్రి కాంప్రమైజ్ అయినా బీఆర్ఎస్ అస్సలు ఒప్పుకోదని స్పష్టం చేశారు. గత అరవై ఏళ్లలో కాంగ్రెస్ ఏడాదికి సగటున 4 టీఎంసీల చొప్పున అనుమతులు తెస్తే, బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున పర్మిషన్లు తెచ్చామని గుర్తుచేశారు.

మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నామని, ఇంకా 138 టీఎంసీల అనుమతులు రావాల్సి ఉందని వివరించారు. ఏపీ ప్రభుత్వం అక్రమంగా 'బనకచర్ల' ప్రాజెక్ట్ నిర్మిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోయిందని, ఆ నిద్రను తట్టిలేపింది బీఆర్ఎస్సేనని చెప్పారు.

పాలమూరు పేరిట సమ్మక్క-సారక్క ప్రాజెక్టును రేవంత్ రెడ్డి ఎండబెడుతున్నారని, తాగేందుకు మంచి నీళ్లు లేక పాలమూరు తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోని మేడిగడ్డ గేట్లను రిపేర్ చేయడం చేతకాదు గానీ, తుంగభద్ర గేట్ల రిపేర్ కోసం రేవంత్ రెడ్డి

వెళ్తున్నారని విమర్శించారు. హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డికి హిట్లర్ స్ఫూర్తి అయితే, నీళ్ల విషయంలో రోమ్ తగలబడుతుంటే ఫిడేల్ వాయించిన నీరో చక్రవర్తి స్ఫూర్తి అనిపిస్తోందని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రి అయిన రేవంత్ రెడ్డి, తెలంగాణను ముంచే ముంపు మేస్త్రి కావొద్దని హరీష్ రావు హితవు పలికారు. కాంగ్రెస్ వైఖరి వల్ల ఆంధ్రప్రదేశ్ సుజలం, కర్ణాటక సుఫలం, తెలంగాణ నిష్ఫలంగా మారుతోందని, కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు ఒక్క చుక్క నీటి విషయంలో అన్యాయం జరిగినా కేసీఆర్, బీఆర్ఎస్ ఊరుకునే ప్రసక్తే లేదని తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.

## పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?



- బాధ్యతాయుత పదవిలో ఉన్న ఎంపీ ఇలాగేనా వ్యాఖ్యలు
- అసదుద్దీన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:
ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ భారత పాస్‌పోర్టులు, పౌరసత్వంపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
ఒక ప్రజాప్రతినిధిగా, న్యాయవాదిగా ఉన్న అసదుద్దీన్‌కు పాస్‌పోర్టుకు, పౌరసత్వానికి మధ్య ఉన్న చట్టపరమైన తేడాలు

03 లో

# నేడు పల్స్ పోలియో కార్యక్రమం

●హ్యామ్ రోడ్లకు నేడు సీఎం శంకుస్థాపన

●నల్లగొండ జిల్లా కనగల్‌లో నేడు శ్రీకారం



నల్లగొండ, నేటిధాత్రి:

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల రూపురేఖలను మార్చేలా ప్రభుత్వం భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతోంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) పద్ధతిలో చేపట్టనున్న ఈ ప్రతిష్ఠాత్మక రోడ్ల పనులకు 28న నల్లగొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.

రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ మెగా రోడ్డు ప్రాజెక్టు కోసం ప్రభుత్వం సుమారు రూ.13,006 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. దీని ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాంతాలను అనుసంధానిస్తూ వేగవంతమైన, సురక్షితమైన, అత్యాధునిక రవాణా సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,092 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 441 రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, వాణిజ్య పరంగా కీలకమైన మార్గాలను బలోపేతం చేసేందుకు ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. హ్యామ్ విధానంలో చేపట్టడం వల్ల పనులు అత్యంత నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తవుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ రహదారుల రూపకల్పన జరిగింది.

కనగల్‌లో జరిగే ఈ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రులు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కానున్నారు. ఈ పనులు పూర్తయితే తెలంగాణలో మౌలిక వసతుల రంగం సరికొత్త మైలురాయిని అధిగమిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

# రాజధానిలో రౌడీయిజం చేసే యత్నం

●అమరావతితో వీకేం పని వెళ్లారు?

●వైకాపా నేతల తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత



అమరావతి, నేటిధాత్రి:

వైసీపీ నేతలకు అమరావతిలో పర్యటించే నైతిక అర్హత లేదని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రైతులను పరామర్శించడానికి వెళ్లారా? లేక రాజధానిలో రౌడీయిజం చేయటానికి వెళ్లారా? అని ప్రశ్నించారు. వైసీపీ నేతలను రాజధాని రైతులు అడ్డుకోవడంపై హోం మంత్రి అనిత స్పందించారు. "మీరు వెళ్తే సమస్య వస్తుందని పోలీసులు ముందే చెప్పారు. మీరు వెళ్లిన పెనుమాకలో 90 శాతం రైతులు రాజధానికి భూములు ఇచ్చిన వారే. రైతులపై రౌడీయిజం చేయడానికి గూండాలను వెంటబెట్టుకుని వెళ్లారు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులే తప్పు చేసినట్టు ఇప్పుడు వైసీపీ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. వైసీపీ నేతల వెంట వెళ్లిన వారిలో ఎంతమంది రౌడీషీటర్లు ఉన్నారో డిపార్ట్‌మెంట్ దగ్గర మొత్తం సమాచారం ఉందన్నారు. వైసీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తామన్నారు. అమరావతి ప్రజల కలల రాజధాని ఈరోజు శరవేగంగా ముందుకు వెళుతోందని అన్నారు. 2027 నాటికి అమరావతి పూర్తి కావాలని అందరం అహర్నిశలూ కష్టపడుతున్నామని హోం మంత్రి వెల్లడించారు.

ఆనాడు అమరావతి రాజధాని అని ఒప్పుకొని, తర్వాత మూడు రాజధానుల డ్రామాలాడారని విమర్శించారు. మరలా ఇప్పుడు "మా విజన్" అంటూ ఏ ముఖం పెట్టుకుని రాజధానిలో పర్యటిస్తారని ప్రశ్నించారు. అమరావతి పూర్తయితే తమకు మనుగడ కూడా ఉండదని వైసీపీ ఈ డ్రామాలు చేస్తోందని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ అమరావతి రైతులపై రౌడీ మూకలతో చేసిన దాడేనని అన్నారు. జరిగిన ఘటనపై అధికారులను అడిగి సమాచారం తెలుసుకున్నట్లు తెలిపారు. అమరావతి రైతులు కడుపుమంటతో ఉన్నారన్నారు. అమరావతి రైతులకు అండగా ఉన్నందుకు గతంలో చంద్రబాబుపై భావప్రకటన స్వేచ్ఛ అంటూ దాడులు చేశారని, కానీ మేము అలాంటి వాటిని ప్రోత్సహించడం లేదని అనిత అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటుందని, విచారణ కూడా చేస్తామన్నారు. వైసీపీ నేతలను అడ్డుకుంది అమరావతి రైతులేనని, టీడీపీ కార్యకర్తలు కాదని స్పష్టం చేశారు. ఆనాడు టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన రౌడీలు, గూండాలు నేడు రాజధాని రైతులపై దాడికి వచ్చారని అన్నారు. వారందరి విజువల్స్ కూడా ఉన్నాయని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల హామీలను నెరవేరుస్తున్నాం

●వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం తగదు

●మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ... 32 డిమాండ్లలో 29 పరిష్కారానికి చర్యలు పూర్తి అయ్యాయన్నారు. 11 శాతం పీఆర్సీ జూలై జీతాల నుంచే అమలు చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తామన్నారు. విలీన కమిటీలో కార్మిక ప్రతినిధులకు చోటు కల్పిస్తామని చెప్పారు.

గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాతే విలీన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విలీన ప్రక్రియపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందన్నారు. కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రచారాలను నమ్మొద్దన్నారు. ఎన్నికల నోడల్ అధికారిగా జేఎల్‌సీ సునీత నియామకం జరిగిందన్నారు. ఏపీ తరహా ఇబ్బందులు రాకుండా విలీన విధివిధానాలను రూపొందించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు.

ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుతో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తుచేశారు.

సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు. యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడీ స్థాయి కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం అంశాలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందన్నారు. పీఆర్సీ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ గుర్తింపు సంఘాల ఎన్నికలేనని, ఇప్పుడు మాట మార్చి ప్రజలను, కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదని మంత్రి అన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు.

అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం అందరి సమక్షంలో తీసుకున్నామని వెల్లడించారు.

దీనిలో భాగంగానే ప్రభుత్వం ఇప్పటికే గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించిందని, లేబర్ జాయింట్ కమిషనర్ సునీతను ఎన్నికల నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి త్వరలోనే గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించే దిశగా వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు.

కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించి, ఆ సంఘం నుంచి ప్రతినిధులను విలీన కమిటీలో చేర్చే ప్రక్రియను ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ మాదిరిగా విలీనం తర్వాత ఇబ్బందులు కలగవద్దనే ఉద్దేశంతో గుర్తింపు కార్మిక సంఘాల నేతలను కమిటీలో చేర్చి విధివిధానాలు రూపొందించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.

ఈ పరిస్థితుల్లో కొంతమంది కార్మిక సంఘాల నాయకులు గుర్తింపు సంఘాల ఎన్నికలు జరగకుండా, విలీన ప్రక్రియను కూడా వివాదాస్పదం చేసేలా వ్యవహరించడం సరికాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోందని, కార్మికులు వాస్తవాలను గుర్తించి అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

మాట మీద నిలబడే కాంగ్రెస్ ప్రభుత్వం విలీన ప్రక్రియ గురించి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని, గుర్తింపు సంఘం కార్మిక నేతలను కమిటీలో చేర్చి విలీన విధివిధానాలు రూపొందించాలని భావిస్తోందని, దీనిని సమస్త కార్మిక లోకం గమనించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# హైవే పక్కన ఇద్దరు బీహార్ కూలీల మృతదేహాలు.. ప్రమాదమా? హత్యనా?

కోదాడ, నేటిధాత్రి:

పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం వద్ద జాతీయ రహదారిపై ఇద్దరు కూలీలు అనుమానస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. గత రెండేళ్లుగా కోదాడలోని రైస్ మిల్లులో హమాలీలుగా పనిచేస్తున్న ఈ కూలీలు రోడ్డు ప్రమాదంలో చనిపోయారా లేక హత్యకు గురయ్యారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. పూర్తి



వివరాలు తెలియాల్సి ఉంది.

# నాలుగు జిల్లాల తలరాత మార్చే వెలిగొండ

➢భూములు ఇచ్చిన రైతుల త్యాగం మరువలేనిది..

➢నిర్వాసితులకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత

➢తొలివిడతలో రూ.300 కోట్ల పరిహారం జమ

➢2027 నాటికి వెలిగొండ పూర్తి

➢4.47 లక్షల ఎకరాలకు సాగునీరు..

➢23 లక్షల మందికి తాగునీరు

➢మార్కాపురంలో సీఎం చంద్రబాబు



మార్కాపురం, నేటిధాత్రి:

నాలుగు జిల్లాల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే మహత్తర సాగునీటి ప్రాజెక్టు వెలిగొండ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం తమ భూములను త్యాగం చేసిన రైతుల సేవలను రాష్ట్రం ఎన్నటికీ మరచిపోదని అన్నారు. నిర్వాసితుల సంక్షేమం, పునరావాసం, సాగునీటి కల్పన.. ఈ మూడు అంశాలను సమాన ప్రాధాన్యంతో ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లా పర్యటనలో భాగంగా దోర్నాల మండలం గంటావానిపల్లిలో వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించిన అనంతరం నిర్వాసిత రైతులు, లబ్ధిదారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

### నీటి కోసం దశాబ్దాల నిరీక్షణకు ముగింపు

ఒకప్పుడు ఈ ప్రాంత ప్రజలు తాగునీటి కోసం, సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని సీఎం గుర్తు చేశారు. ఫ్లోరైడ్ నీరు తాగి అనేక కుటుంబాలు ఇబ్బందులు పడిన పరిస్థితులను ప్రస్తావిస్తూ.. కృష్ణా నదీ జలాలు ఈ ప్రాంతానికి చేరుతాయని ఒకప్పుడు ఎవరూ ఊహించలేదన్నారు. రాయలసీమతో పాటు మార్కాపురం ప్రాంతానికి కృష్ణా జలాలు అందించాలన్న ఆలోచన దివంగత ఎన్టీఆర్‌దేనని గుర్తుచేశారు.

### 1996లో ప్రారంభం.. ఇప్పుడు వేగంగా పనులు

1996 మార్చి 26న వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్న చంద్రబాబు.. అప్పట్లోనే పునరావాసం కోసం రూ.900 కోట్ల ప్రణాళిక రూపొందించామని తెలిపారు. మధ్యలో ప్రభుత్వాలు మారడం, నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టు ఆలస్యమైందని విమర్శించారు. గత ప్రభుత్వాలు కూడా చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే పదేళ్ల కిందటే వెలిగొండ పూర్తయ్యేదని అన్నారు.

### నిర్వాసితులే ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యం

ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగం వృథా కాదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తొలి విడతలో 3,351 నిర్వాసిత కుటుంబాలకు రూ.300 కోట్ల పరిహారం జమ చేస్తున్నామని చెప్పారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పునరావాస కాలనీల్లో రోడ్లు, విద్యుత్, తాగునీరు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు.

### 2027 నాటికి పూర్తి లక్ష్యం

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే రూ.3,900 కోట్ల వ్యయం చేస్తున్నామని సీఎం వెల్లడించారు. ఫేజ్-1, ఫేజ్-2 పనులు వేగంగా కొనసాగుతున్నాయని, 2027 నాటికి మిగిలిన అన్ని పనులను పూర్తి చేసి పూర్తిస్థాయిలో నీరు అందించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

### లక్షల ఎకరాలకు జీవనాధారం

వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, 23 లక్షల మందికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సీఎం తెలిపారు. 43.5 టీఎంసీల నీటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సుంకేసుల, గొట్టిపడియ డ్యామ్‌ల అభివృద్ధికి పరిపాలనా అనుమతులు ఇచ్చామని, పనులు కూడా ప్రారంభమయ్యాయని వెల్లడించారు.

### వెలిగొండతో నాలుగు జిల్లాల రూపురేఖలు మారతాయి

వెలిగొండ నీళ్లు అందుబాటులోకి వస్తే వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. చుట్టుపక్కల భూముల విలువ పెరుగుతుందని, రైతుల ఆదాయం రెట్టింపవుతుందని చెప్పారు. మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల అభివృద్ధికి వెలిగొండ కీలకంగా మారుతుందని పేర్కొన్నారు.

### హార్టికల్చర్‌కు పెద్దపీట

మార్కాపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా హార్టికల్చర్ అభివృద్ధికి రూ.1 లక్ష కోట్ల ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఇందులో రూ.40 వేల కోట్లు ప్రభుత్వ పెట్టుబడులు, రూ.60 వేల కోట్లు ప్రైవేట్ పెట్టుబడుల ద్వారా సమీకరిస్తామని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు.

### వైసీపీపై విమర్శలు

గత ప్రభుత్వం వెలిగొండ పేరుతో ప్రజలను మోసం చేసిందని సీఎం ఆరోపించారు. టన్నెల్-2లో యంత్రం చిక్కుకుపోయినా తొలగించకుండా ప్రారంభోత్సవం చేశారని విమర్శించారు. ప్రాజెక్టు పనులు పూర్తి కాకుండానే ప్రచారానికి ప్రాధాన్యం ఇచ్చారని మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలకు ముగింపు పలకాలని పిలుపునిచ్చారు.

### అమరావతి.. పోలవరం.. వెలిగొండ ప్రభుత్వ ప్రాధాన్యత

అమరావతి, పోలవరం, వెలిగొండ రాష్ట్ర భవిష్యత్తును మార్చే మూడు కీలక ప్రాజెక్టులని చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని, పోలవరం పనులను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. నదుల అనుసంధానం తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులో గంగా-కావేరి అనుసంధానాన్ని కూడా సాధించాలని సంకల్పం వ్యక్తం చేశారు.

### 30 ఏళ్ల కల నెరవేరుతోందంటూ రైతుల భావోద్వేగం

ముఖ్యమంత్రి సమావేశంలో వెలిగొండ నిర్వాసిత రైతులు భావోద్వేగానికి గురయ్యారు. మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టు ఇప్పుడు పూర్తికావడం ఆనందంగా ఉందని తెలిపారు. పునరావాసం, పరిహారం సకాలంలో అందిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఎంను కోరారు.

# సంక్షేమంతో పాటు...అభివృద్ధి కూడా ముఖ్యమే



అమరావతి, నేటిధాత్రి:

ఒక్క సంక్షేమ పథకాలే కాదు.. అభివృద్ధి కూడా ముఖ్యమన్నది జనసేన విధానమని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల విషయంలో జనసేన పార్టీకి ఎలాంటి వ్యతిరేకత లేదని అన్నారు. నిజంగా నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వ సహాయం, ఉచిత పథకాలు అవసరమేనని ఆయన పేర్కొన్నారు.

అయితే సంక్షేమం పేరుతో మాత్రమే ప్రభుత్వాన్ని నడపడం సాధ్యం కాదని, ప్రజలు అభివృద్ధిని కూడా కోరుకుంటారని వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

రోడ్లు, ఆస్పత్రులు, స్కూళ్ల అభివృద్ధి కూడా చాలా ముఖ్యమని అన్నారు. దీనిపై గ్రామస్థాయిలోనే చర్చ సాగాలని పార్టీ నేతలకు పవన్ సూచించారు. కేవలం బటన్ నొక్కి నగదు బదిలీలు చేస్తే ప్రజలు ఎప్పటికీ ఓట్లు వేస్తారనే భావన సరికాదని అన్నారు. అలాంటి రాజకీయాలకు నిలువెత్తు ఉదాహరణ గత ప్రభుత్వం అని, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కూడా సమానంగా ఉండాలని చెప్పారు.

గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రోడ్ల నిర్మాణం వంటి అంశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని పవన్ విమర్శించారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఎంతసేపు బటన్ నొక్కి డబ్బులు పంపించామని చెప్పడం కంటే, ప్రజలు ప్రయాణించే రోడ్లు ఎవరు వేశారు? దశాబ్దాలుగా నిర్మించని రహదారులు ఇప్పుడు ఎలా నిర్మితమయ్యాయి? అనే విషయాలను కూడా చూడాలని పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజలకు సంక్షేమం ఎంత అవసరమో, నాణ్యమైన రహదారులు, ఆస్పత్రులు, ఇతర మౌలిక వసతులు కూడా అంతే అవసరమని అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వాలు తమ బాధ్యతగా అభివృద్ధిపై దృష్టి పెట్టకపోతే, ఎన్ని ఉచిత పథకాలు అమలు చేసినా ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందరని పేర్కొన్నారు.

వైకాపా నేతలు ఎప్పుడూ విధానాలపై మాట్లాడరని, తిట్ల దండకం అందుకుంటారని జనసేన అధినేత అన్నారు. గతంలో కాకినాడకు చెందిన వైకాపా నేత ఎంత దారుణంగా దూషించారో అంతా చూశారన్నారు. 11 సీట్లు వచ్చిన తర్వాత కూడా వైకాపా నేతలు ఏమాత్రం తగ్గకుండా మాట్లాడుతున్నారని అన్నారు.

జనసేన నేత పంతం నానాజీ మాట్లాడిన మాటలు తాను విన్నానన్న పవన్, అలాంటి వాటిని ప్రోత్సహించనని చెప్పారు. కుల రాజకీయాలను ఎప్పటికీ ప్రోత్సహించనని, దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల పేరిట వేర్వేరు హాస్టళ్లు ఉండకూడదని అన్నారు. పిల్లలందరికీ ఒకటే హాస్టల్ ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.

కులాలతో రాజకీయాలు చేయను, చేయబోనని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన వారి వివరాలు ఎప్పటికప్పుడు సేకరిస్తామని, సమాచారాన్ని పారదర్శకంగా సేకరించడమే కమిటీల బాధ్యత అని తెలిపారు. కమిటీల ఎంపికపై కొందరు విమర్శలు చేస్తున్నారని, అది సరికాదన్నారు. ఎన్ని ఏళ్లుగా కష్టపడుతున్నారనే అంశాన్ని బేరీజు వేసుకుని కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు.

కమిటీల్లో ఉన్న వారికి విధివిధానాలు అందిస్తామని, సేకరించిన సమాచారాన్ని తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న వారిని గుర్తించాలని అన్నారు.

గాదె సాయికృష్ణ వివాదంపై స్పందించిన పవన్, కృష్ణలంకలో ఒక గొడవ జరిగితే నిందితుడికి కులాన్ని ఎలా అంటగడతారని ప్రశ్నించారు. తప్పు ఎవరు చేసినా, ఏ కులం వారు చేసినా తప్పేనని అన్నారు. కాపు అయితే ఒప్పు.. ఇంకొకరు అయితే తప్పా? అని ప్రశ్నించారు.

తనకు పేపర్లు, ఛానళ్లు లేవని.. జనసైనికులే తన మీడియా అని వ్యాఖ్యానించారు. ఇలాంటి అంశాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాలను సమానంగా చూడటమే సామాజిక న్యాయమని తెలిపారు. కుల రాజకీయం రాజకీయ విజయం కావొచ్చు గానీ.. సామాజిక విజయం కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

అధికారం ఎప్పుడూ జగన్ అండ్ కో చేతిలోనే ఉండాలా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు ప్రతి అంశంలోనూ కులాన్ని, మతాన్ని వాడతారని విమర్శించారు. వైసీపీలో పనిచేసిన నాయకులు ఇప్పుడు మన వేదికపై ఉన్నారని ప్రస్తావించారు. వీరు దిగజారి మాట్లాడిన దాఖలాలు ఎప్పుడైనా చూశారా అని ప్రశ్నించారు. వైసీపీలో ఇతర నేతలు నోరు తెరిస్తే అసభ్య వ్యాఖ్యలే చేస్తారని, వ్యక్తిత్వ హననాలకు పాల్పడతారని అన్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ వ్యక్తి అయినప్పటికీ విలువలతో మాట్లాడారని పవన్ పేర్కొన్నారు.

18 వేల మంది సాధక్‌లను కలవాలనేది తన భావన అని చెప్పారు. ప్రతి ఊరిలో బాధ్యతలు అప్పగించిన నాయకుడు అక్కడ కనీసం రెండు వేల మంది ప్రజలకు తెలిసి ఉండాలని సూచించారు.

ఎమ్మెల్సీ నాగబాబును అరకుకు పంపించామని, ఆయన ప్రజలతో మాట్లాడతారని, ప్రకృతిని సంరక్షిస్తారని అన్నారు. పల్నాడుకు బాలినేని శ్రీనివాసరెడ్డి సరైన వ్యక్తి అని భావించి బాధ్యత అప్పగించామని చెప్పారు. కాకినాడకు సామినేని ఉదయభాను సరైన నాయకుడని భావించామని తెలిపారు. మంత్రి కందుల దుర్గేశ్‌ను అమలాపురం పంపితే బంధువులు ఎక్కువ అని కొందరు అన్నారని, అయితే పని చేసే వారికే ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.

'పుష్కర కాలం పాటు మీరు నలిగారు. మీరు ఏ పని చేస్తున్నారో కాదు.. దేశానికి సేవ చేసే వారిని ప్రోత్సహిస్తా' అని స్పష్టం చేశారు.

తనకు దేశం తర్వాతే ఏదైనా అని, కులం అనేది సామాజిక వాస్తవమని పేర్కొన్నారు. కులాల గురించి మాట్లాడతానని కొందరు అంటారని, కానీ తాను ఎప్పుడూ కులం కార్డు తీసుకుని రాజకీయాలు చేయనని స్పష్టం చేశారు.

రాష్ట్రం బాగుండాలని, దేశం బాగుండాలని, మానవత్వం నిలవాలని కోరుకుంటున్నానన్నారు. కులం ఇంటి గడపలోపలే ఉండాలని, గడప దాటాక మన సంస్కృతి, ధర్మం, దేశం, మానవత్వం గుర్తుకు రావాలని సూచించారు.

స్థాయికి దిగజారి మాట్లాడేవారికి కూడా అవసరమైతే తాను కౌంటర్ ఇవ్వాల్సి వస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలోకి అందరూ ఈ సందేశాన్ని తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లకు బదులుగా పిల్లలందరికీ ఒకే హాస్టల్ ఉండాలని మరోసారి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలే కులాల పేరుతో పిల్లలను విడదీస్తున్నాయని అన్నారు.

ఓట్ల కోసం ప్రజల్లోకి వెళ్లినప్పుడు దళితులు, కాపులు, బీసీలు అంటూ విడగొట్టి మాట్లాడుతున్నారని, రాజకీయాలు ఇలా నడుస్తాయని తనకు తెలియదని, తనకు కులాల ఐక్యతే ముఖ్యమని చెప్పారు.

కులం ఐడెంటిటీని తాను మార్చలేనని అన్నారు. లింగమనేని రమేశ్‌కు రాజ్యసభ ఇస్తే ఆ కులం పేరుతో కొందరు విమర్శలు చేశారని ప్రస్తావించారు. ఆయన పడిన కష్టాన్ని గుర్తించి బాధ్యతలు అప్పగించానని చెప్పారు.


వైసీపీ రాజకీయ ప్రయోజనాల కోసం తనపై విమర్శలు చేయడం తగదని అన్నారు. ఇన్ని బలమైన కులాలు ఉండి కూడా అధికారంలోకి ఎందుకు రాలేకపోతున్నాయని ప్రశ్నించారు. బీసీల్లో 105 కులాలు ఉన్నాయని, కాపుల్లో బలిజ, ఒంటరి తదితర ఉపవర్గాలు ఉన్నాయని వివరించారు. ఇప్పటివరకు అధికారం కోసం తాను పని చేయలేదని, అవకాశాలు అడిగే స్థాయిలోనే ఉన్నానని తెలిపారు. యాభై శాతం బీసీ సామాజిక వర్గాలు కలిసికట్టుగా ఉంటే అధికారం సాధించవచ్చని అన్నారు. గొడవలు వచ్చినప్పుడు అందరూ ఏకం అవుతారని, కానీ ఓట్ల సమయంలో మాత్రం విడిపోయి ఇతరులకు అవకాశం ఇస్తున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# గోదావరి వరదలపై అప్రమత్తం కండి

✸గత అనుభవాలతో ముందస్తు నష్టనివారణ చర్యలు

✸పుష్కరాల సందర్భంగా గోదావరి తీరం పరిశుభ్రంగా ఉండాలి

✸అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశాలు



హైదరాబాద్, నేటిధాత్రి:

ఇటీవల కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చీకటి ఒప్పందాలు ఏంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో మూడు రాష్ట్రాల సీఎంలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురే కూర్చుని ఏం ఒప్పందాలు చేసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు.

తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఏపీలో గుండ్రేవుల ప్రాజెక్టులు కడతామంటుంటే మన ముఖ్యమంత్రి చారిత్రక ఒప్పందం అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులకు నీళ్లు ఇవ్వబోమని ట్రిబ్యునల్ చెప్తే, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాన్ని రానీయకుండా అడ్డుకున్నామని, కానీ ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రి తన శిష్యుడైన తెలంగాణ సీఎం అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును ముందుకు తెచ్చారని ఆరోపించారు.

ఆర్‌డీఎస్‌కు పక్కా నీటి కేటాయింపులపై ఏమైనా స్పష్టమైన హామీ వచ్చిందా అని ప్రశ్నిస్తూ, రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన లేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు.

ముఖ్యమంత్రి కాంప్రమైజ్ అయినా బీఆర్ఎస్ అస్సలు ఒప్పుకోదని స్పష్టం చేశారు. గత అరవై ఏళ్లలో కాంగ్రెస్ ఏడాదికి సగటున 4 టీఎంసీల చొప్పున అనుమతులు తెస్తే, బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున పర్మిషన్లు తెచ్చామని గుర్తుచేశారు.

మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నామని, ఇంకా 138 టీఎంసీల అనుమతులు రావాల్సి ఉందని వివరించారు. ఏపీ ప్రభుత్వం అక్రమంగా 'బనకచర్ల' ప్రాజెక్ట్ నిర్మిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోయిందని, ఆ నిద్రను తట్టిలేపింది బీఆర్ఎస్సేనని చెప్పారు.

పాలమూరు పేరిట సమ్మక్క-సారక్క ప్రాజెక్టును రేవంత్ రెడ్డి ఎండబెడుతున్నారని, తాగేందుకు మంచి నీళ్లు లేక పాలమూరు తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోని మేడిగడ్డ గేట్లను రిపేర్ చేయడం చేతకాదు గానీ, తుంగభద్ర గేట్ల రిపేర్ కోసం రేవంత్ రెడ్డి వెళ్తున్నారని విమర్శించారు. హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డికి హిట్లర్ స్ఫూర్తి అయితే, నీళ్ల విషయంలో రోమ్ తగలబడుతుంటే ఫిడేల్ వాయించిన నీరో చక్రవర్తి స్ఫూర్తి అనిపిస్తోందని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రి అయిన రేవంత్ రెడ్డి, తెలంగాణను ముంచే ముంపు మేస్త్రి కావొద్దని హరీష్ రావు హితవు పలికారు. కాంగ్రెస్ వైఖరి వల్ల ఆంధ్రప్రదేశ్ సుజలం, కర్ణాటక సుఫలం, తెలంగాణ నిష్ఫలంగా మారుతోందని, కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు ఒక్క చుక్క నీటి విషయంలో అన్యాయం జరిగినా కేసీఆర్, బీఆర్ఎస్ ఊరుకునే ప్రసక్తే లేదని తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.

# విద్యారంగానికి సర్కారు పెద్దపీట



- రూ. 2.25 కోట్లతో గురుకుల కళాశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు : మంత్రి పొంగులేటి
- రూ. 6.75 కోట్లతో ఊటవాగు తండా చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగర పరిధిలోని దానవాయిగూడెం టీజీఎస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్ బాలికల జూనియర్ కళాశాలలో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి, మరమ్మతుల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రభుత్వ గురుకులాల్లో చదువుకునే పేద కుటుంబాల విద్యార్థులకు అత్యుత్తమ బోధనతో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సాధారణంగా పరిపాలనా అనుమతులు వచ్చినా పనులు ప్రారంభం కావడానికి, పూర్తి కావడానికి ఏళ్ల సమయం పడుతుందని.. కానీ ఈ కళాశాలలో అధికారులు, ప్రిన్సిపాల్ సమన్వయంతో పనులను వేగవంతం చేయడం అభినందనీయమన్నారు. పాఠశాలను తమ సొంత ఇంటిలా భావించి అభివృద్ధికి శ్రమిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

### డైట్, కాస్మెటిక్ ఛార్జీల పెంపుతో అండగా నిలిచాం...

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గురుకుల విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను ఏకంగా 200 శాతం మేర పెంచి పేద తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించామన్నారు. విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలని, ఈ గురుకులాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. రాబోయే 15 రోజుల్లో కళాశాల ప్రాంగణం, క్రీడా మైదానాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అదనపు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
అనంతరం ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు, తీర్థాల గ్రామాల సమీపంలోని ఊటవాగు తండా వద్ద రూ. 6.75 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న చెక్‌డ్యాం పనులకు మంత్రి పొంగులేటి భూమిపూజ చేశారు. ఈ ప్రాంత రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాల్లో ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఆర్ అండ్ బీ ఈఈ బషీర్, కళాశాల ప్రిన్సిపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హుల ఓట్లు తొలగించకుండా చూసుకోవాలి



- ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రంగారెడ్డి, నేటిధాత్రి:
కార్యకర్తలే కథానాయకులై కదం తొక్కితే ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ పార్టీకే మెజారిటీ వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కార్యకర్తలు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలన్నారు.
అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. డిజిటల్ రూపంలో పార్టీ సభ్యత్వ నమోదును పెద్దఎత్తున విజయవంతం చేయాలని, ప్రతి కార్యకర్తకు పార్టీ తరపున ప్రత్యేక గుర్తింపు కార్డును ఇస్తామని అన్నారు. ఈ గుర్తింపు కార్డుతో కార్యకర్తలు ఎక్కడికెళ్లినా గౌరవం లభిస్తుందని చెప్పారు.
వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహేశ్వరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోష్ చూస్తుంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిపోయిన భావన కలుగుతోందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయిపోయారని అనిపిస్తోందన్నారు.
మహేశ్వరంలో మరోసారి సబితమ్మ గెలుపు తథ్యమని తేలిపోయిందన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలిసేది పక్కా.. బ్రహ్మాండంగా బీఆర్ఎస్ గెలిచేది పక్కా.. రాష్ట్రంలో గులాబీ జెండా ఎగిరేది పక్కా అని అన్నారు.
తెలంగాణ నలుదిశలా ఒకే నినాదం మారుమోగుతోందని, అదే "కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలె" అని పేర్కొన్నారు. రాష్ట్రంలో వికాసం పోయిందని, విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలిందన్నారు. కేసీఆర్ కిట్ పోయిందని.. కరెంటు కోతల కాలం వచ్చిందన్నారు. రైతుబంధు పోయిందని.. రాహుల్ బంధు వచ్చిందని విమర్శించారు.
రాష్ట్రంలో సంక్షేమ పథకాల పాతర.. కుంభకోణాల జాతర నడుస్తోందన్నారు. సీఎంగా రేవంత్ ఉన్నా ప్రజలు కేసీఆర్‌ను తలుచుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.
తెలంగాణ ఉద్యమంలో మహేశ్వరం ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య ఉస్మానియా విశ్వవిద్యాలయం వద్ద రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాల స్ఫూర్తితోనే పదేళ్ల పాలన సాగిందన్నారు. ప్రజా సంక్షేమం, ప్రగతిపథం రెండు జోడెద్దుల్లా ముందుకు సాగాయని చెప్పారు.
ఇవాళ బీఆర్ఎస్ ఓడిపోవడం వల్ల ఎవరు నష్టపోయారో ఆలోచించాలని సూచించారు. కేసీఆర్‌కు పదవులు కొత్త కాదని, ఎన్నో పదవులను త్యాగం చేశారని, 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కేసీఆర్ సొంతమని కేటీఆర్ పేర్కొన్నారు.

# మంత్రి సీతక్కపై కుట్రలు మానుకోవాలి

**ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అంకం సురేష్ ముదిరాజ్**

ములుగు/మల్లంపల్లి,నేటిధాత్రి:
మంత్రి సీతక్క ఎదుగుదలను, ములుగు జిల్లా అభివృద్ధిని తట్టుకోలేక ప్రతిపక్షాలు కావాలనే అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నాయని ములుగు జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అంకం సురేష్ ముదిరాజ్ ఆరోపించారు. మల్లంపల్లి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి నదిలో అక్రమ ఇసుక తవ్వకాల్లో మంత్రి సీతక్క పాత్ర ఉందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమని ఖండించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని, ములుగు జిల్లాలో మంత్రి సీతక్కకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా మంత్రి సీతక్కకు ములుగు జిల్లాలో ఉన్న ప్రజాభిమానాన్ని ఏమాత్రం తగ్గించలేవని సురేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధే సీతక్క లక్ష్యమని పేర్కొన్నారు. మంత్రి సీతక్కపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించిన ఆయన,



ఇప్పటివరకు గౌరవం, సంయమనంతో వ్యవహరించామని, ఇకపై పదేపదే అసత్య ప్రచారం చేసి తమ సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు. రాజకీయ విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, వ్యక్తిత్వ హననానికి పాల్పడితే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారం అందించాలి



నర్సంపేట, నేటిధాత్రి:
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రతి అర్హ ఓటరికి ఎన్యుమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 26వ వార్డు పరిధిలోని 148, 149 పోలింగ్ కేంద్రాలకు చెందిన బీఎల్ఓ ఎన్. అనురాధ శనివారం ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్‌కు ఫారాలను అందజేశారు.
ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారం అందించి, వారి వివరాలను సేకరించాలని సూచించారు. ఓటర్లు ఫారాలను త్వరగా పూర్తిచేసి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విజయవంతానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పుంజుకుంటున్న నైరుతి రుతుపవనాలు

**చురుగ్గా కదులుతున్నాయన్న వాతావరణ శాఖ**

హైదరాబాద్, నేటిధాత్రి:
నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి రోజులు గడుస్తున్నా వర్షాలు లేక తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురు అందించింది. రుతుపవనాలు ఆలస్యంగా పుంజుకోవడంతో రాష్ట్రంలో వర్షపాతం కొరత ఏర్పడింది.
అయితే తాజాగా రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, దీని ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా రానున్న ఏడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది.
వాతావరణ కేంద్రం తాజా అంచనాల ప్రకారం ఇవాళ ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.
వీటితో పాటు హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో ఉరుములు,



మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.
ఈ సమయంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.
రాష్ట్రవ్యాప్తంగా వర్ష సూచన నేపథ్యంలో వాతావరణ శాఖ తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జూలై 2వ తేదీ వరకు వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది. ఉత్తర, మధ్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, ఒకటి రెండు ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మాత్రం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలే నమోదయ్యే సూచనలు ఉన్నాయని వివరించింది.
ఇక రాజధాని హైదరాబాద్‌లోనూ వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండటంతో ఉక్కపోత నుంచి నగరవాసులకు ఉపశమనం లభించింది. ఇవాళ మధ్యాహ్నం తర్వాత తేలికపాటి జల్లులతో ప్రారంభమై, సాయంత్రం 6 గంటల తర్వాత వర్షం తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.
రాత్రి వేళ నగరంలో భారీ వర్షం కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.

# కొండపైన వర్తక సంఘాన్ని వెంటనే రద్దు చేయాలి




యాదగిరిగుట్ట నేటిధాత్రి:
యాదగిరిగుట్టలో కొంతకాలంగా యాదాద్రి పరిరక్షణ సమితి పేరుతో నిరసనలు తెలుపుతున్న పరిరక్షణ సమితి సభ్యులు శనివారం రోజు యాదగిరిగుట్ట కొండా పైన వర్తక సంఘాని రద్దు చేసి వెంటనే టెండర్ వేయాలని కోరుతూ యాదగిరిగుట్ట పట్టణం లో ఎమ్మార్వో కార్యాలయం వద్ద గల అంబేద్కర్ గారి విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది.

# పాటి ఆంజనేయస్వామి దేవాలయంలో వరుణ యాగం

మెట్ పల్లి జూన్ 27 నేటిధాత్రి:
కమ్మర్ పల్లి పాటీ ఆంజనేయ స్వామి దేవాలయంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని సమస్త జనులకు జంతువులకు ప్రాణాధారమైన నీరు ఎంతో అవసరం వర్షాలు కురవాలని పంటలు బాగా పండాలని పాటీ హనుమాన్ దేవాలయంలో సేవా కమిటీ ఆధ్వర్యంలో వరుణ యాగం



నిర్వహించడం జరిగినది డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ తెలిపినారు.

# పరకాలలో పారిశుద్ధ్య సిబ్బందిని పెంచాలి

**మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో 19వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ విజ్ఞప్తి**



పరకాల,నేటిధాత్రి
పరకాల పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య సిబ్బంది సంఖ్యను పెంచాలని 19వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ కోరారు. శనివారం నిర్వహించిన పరకాల మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఆయన పట్టణానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద భూపాలపల్లి రోడ్డులోని యూటర్న్ డివైడర్, బస్టాండ్ సెంటర్ సమీపంలోని హుజురాబాద్ రోడ్డువైపు ఉన్న డివైడర్ ప్రమాదాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. వాహనదారుల భద్రత దృష్ట్యా వాటిని వెంటనే పునర్నిర్మించాలని సూచించారు. రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువుల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, పశువుల యజమానులకు హెచ్చరికలు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ సుందరీకరణలో భాగంగా ప్రధాన డివైడర్లలో మొక్కలు నాటడంతో పాటు అమరధామాన్ని ప్రత్యేక ఉద్యానవనంగా అభివృద్ధి చేసి పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దాలని ప్రతిపాదించారు. అక్కడ అనవసర కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలు సహా పలు ప్రాంతాల్లో ఇంటి నంబర్ల కేటాయింపు సమస్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, దరఖాస్తులు చేసిన వారికి త్వరగా నంబర్లు మంజూరు చేయాలని కోరారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేకంగా స్పందించిన కొయ్యడ శ్రీనివాస్, ప్రస్తుతం ఉన్న సిబ్బంది సంఖ్య సరిపోక అనేక కాలనీల్లో శుభ్రత పనులు సక్రమంగా జరగడం లేదన్నారు. అదనపు పారిశుద్ధ్య కార్మికులను నియమించడం ద్వారా పరిశుభ్రమైన పట్టణంగా పరకాలను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి అంశాలపై మాట్లాడుతూ పరకాలలో డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు వరద ముప్పు నివారణకు ప్రత్యేక సర్వేలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూల్, డిగ్రీ కళాశాల, 100 పడకల ఆసుపత్రి వంటి కీలక అభివృద్ధి పనులు పట్టణ భవిష్యత్తుకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, కమిషనర్ పవన్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మండల వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి**




మెట్ పల్లి జూన్ 27 నేటిధాత్రి:
ఆదివారం నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మండల వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారతదేశం పోలియో రహిత దేశంగా కొనసాగేందుకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం అత్యంత కీలకమన్నారు. గతంలో పోలియో చుక్కలు వేసినా, పూర్తి టీకాలు తీసుకున్నా కూడా ఈ ప్రత్యేక కార్యక్రమంలో మరోసారి పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరం ఉందని తెలిపారు.
మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌లలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు పోలియో చుక్కలు ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు. మొదటి రోజు బూత్‌లలో చుక్కలు వేయించిన అనంతరం, మిగిలిన రోజుల్లో ఇంటింటికీ వెళ్లి మిగిలిపోయిన చిన్నారులను గుర్తించి చుక్కలు వేయనున్నట్లు వివరించారు.
ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలను తప్పకుండా సమీప పోలియో బూత్‌కు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డా. ఎల్లాల అంజిత్ రెడ్డి కోరారు. ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయిద్దాం... పోలియో రహిత సమాజ నిర్మాణానికి మనమందరం కలిసి కృషి చేద్దాం.

# ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించుకోండి.. ఓటును కాపాడుకోండి: బసవరాజు సారయ్య




వరంగల్, నేటిధాత్రి:
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీతో పాటు సీట్ల చోరీకి పాల్పడుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య ఆరోపించారు.
వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్ పూలరంగయ్య సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రస్తుత జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మిట్ట నిశాంత్ గౌడ్, ప్రియాంక దంపతుల ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్ మాట్లాడుతూ, ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన పెంచుకుని అవసరమైన దరఖాస్తు ఫారాలను పూర్తి చేయాలని సూచించారు. తమ ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు భారీ మెజారిటీతో అధికారాన్ని అప్పగించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నాయని




అన్నారు. ప్రతి ఓటరు ఎస్ఐఆర్‌లో తమ వివరాలను నమోదు చేసుకుని ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బసవరాజు శ్రీమాన్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్, పీసీసీ సభ్యుడు నలగొండ రమేష్, కాంగ్రెస్ నాయకులు కరాటే ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ సర్వేశం, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న, మురళి గౌడ్, బసవరాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# కాఫీతో గుండెకు రక్ష



మారిన జీవనశైలిలో గుండె జబ్బుల ముప్పు నానాటికీ పెరుగుతున్నది. అయితే, మనం రోజూ తాగే కాఫీ గుండెను పదిలంగా ఉంచుతుందని సరికొత్త పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. రోజుకు రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగడం వల్ల గుండె జబ్బుల ముప్పు గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ బేకర్ హార్ట్ అండ్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధనను నిర్వహించారు. బ్రిటన్‌కు చెందిన 'యూకే బయోబ్యాంక్' నుంచి సేకరించిన దాదాపు నాలుగున్నర లక్షల మంది డేటాను విశ్లేషించి ఈ అంచనాకు వచ్చారు. దాదాపు పన్నెండున్నర సంవత్సరాల పాటు వీరి ఆరోగ్య అలవాట్లను, కాఫీ వినియోగాన్ని పరిశోధకులు నిశితంగా గమనించారు. ఈ సుదీర్ఘ అధ్యయనంలో ఆశ్చర్యకరమైన నిజాలు వెలుగుచూశాయి.

రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగే వారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం, కాఫీ తాగని వారి కంటే 20% తక్కువగా ఉన్నట్లు తేలింది. గ్రౌండ్ కాఫీ, ఇన్‌స్టంట్ కాఫీ లేదా డీకాఫిన్ అంటే కెఫిన్ తీసేసిన కాఫీ... రకం ఏదైనా సరే, కాఫీ క్రమం తప్పకుండా తాగే వారిలో అకాల మరణాల రేటు చాలా తక్కువగా ఉంది. ఇక, కాఫీలో కేవలం కెఫిన్ మాత్రమే కాదు, శరీరంలో వాపులను తగ్గించే, జీవక్రియలను మెరుగుపరిచే 100కు పైగా జీవసంబంధిత సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. అయితే... చక్కెర, పాలు అతిగా లేకుండా బ్లాక్ కాఫీ లేదా తక్కువ మోతాదు పాలతో తీసుకుంటే ఈ ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. నిజజీవితంలో ఎంతో ఉపయోగపడే ఈ పరిశోధన, కాఫీ ప్రియులకు ఒక తీపి కబురనే చెప్పాలి!

# ఆరోగ్యమే మహాభాగ్యం..

## ఆరోగ్యంగా ఉండాలంటే ఈ 10 అలవాట్లు తప్పనిసరి



నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

### మానసిక శ్రమ ఎక్కువ..

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

### సరిపడా నిద్ర పొందితేనే..

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

### నిద్రలేమి సంకేతాలు ఇవే..

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# వేసవిలో మునగాకుతో కలిగే అద్భుత ప్రయోజనాలు.. తెలిస్తే అస్సలు వదలరు

ఇంటర్నెట్ డెస్క్: సాధారణంగా మునగ కాయలను మనం ఎంతో ఇష్టంగా తింటాం. కానీ, మునగాకులోని ఆరోగ్య రహస్యాలను చాలా మంది పట్టించుకోరు. మునగాకు వేసవి కాలంలో శరీరానికి ఒక వరప్రసాదం లాంటిది. ఎండల వేడిని తట్టుకోవడమే కాకుండా, శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మునగ ఆకు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు ఎంటో తెలుసుకుందాం.

**1. శరీరానికి చలవ:**
మునగాకులో సహజసిద్ధమైన చలవ చేసే గుణాలు మెండుగా ఉన్నాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగకుండా నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. దీనివల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం తగ్గుతుంది.

**2. శక్తినిచ్చే పవర్‌హౌస్:**
వేసవిలో అధిక చెమట వల్ల మనం త్వరగా అలసిపోతాం. మునగాకులో ఉండే ఐరన్, క్యాల్షియం, విటమిన్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. నీరసాన్ని తగ్గించి రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి.

**3. రోగనిరోధక శక్తి పెంపు:**
వేసవిలో ఆహారం త్వరగా పాడవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. మునగాకులో ఉండే విటమిన్-సి రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని కాపాడుతుంది.

**4. జీర్ణక్రియ మెరుగుపడుతుంది:**
మునగ ఆకులో పీచు పదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇది వేసవిలో వచ్చే మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలను దూరం చేస్తుంది. పొట్టను శుభ్రంగా ఉంచుతుంది.

**5. చర్మ సౌందర్య:**
ఎండ వల్ల చర్మం కమిలిపోవడం సహజం. మునగాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షించి, చర్మం ప్రకాశవంతంగా ఉండేలా చేస్తాయి.

**6. మునగాకుతో విటమిన్ సి:**
విటమిన్ సి అధికంగా ఉన్న పదార్థాలు అంటే నిమ్మకాయ, ఉసిరికాయ, నారింజ వంటి పండ్లతో మునగాకు కలిపి తీసుకుంటే చాలా మంచిది. మునగాకు పొడి చేసుకొని అందులో కాసింత నిమ్మరసం కలుపుకొని తీసుకుంటే రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం.

**7. మిరియాలతో మునగాకు:**
మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. మునగాకుతో మిరియాలు కలిపి తీసుకుంటే న్యూట్రియెంట్స్ రెట్టింపవుతాయి. పొడిగా చేసుకొనేటప్పుడు అందులో కొన్ని మిరియాలు కలుపుకుంటే బాగుంటుంది.

### మునగ ఆకును ఎలా తీసుకోవాలి?

వారానికి రెండు సార్లు పప్పులో కానీ, ఇతర కూరల్లో మునగాకు వేసుకొని తింటే మంచిది.



ఎండబెట్టిన ఆకును పొడి చేసి మజ్జిగలో కలుపుకుని తాగితే వేసవి వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది.

పరగడుపున మునగ ఆకుల డికాషన్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది

గమనిక: ఇందులోని సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న వివిధ వనరుల ఆధారంగా పాఠకులకు అందించడం జరుగుతోంది. ఈ సమాచారాన్ని నేటిధాత్రి స్వతంత్రంగా ధ్రువీకరించలేదు.

# వెల్లుల్లితో ఎన్ని లాభాలో.. విరిగిన ఎముకలతో సహా..

ఏ మహామూలిక గుండెజబ్బులకు గొప్ప ఔషధమో, కుష్ఠు సహా అన్ని చర్మవ్యాధులకు నివారకమో, పక్షవాతం మొదలుకొని నరాల వ్యాధులన్నింటికీ ఉపశమనమో... విరిగిన ఎముకలతో సహా సమస్త ఎముక వ్యాధులను ఎదుర్కొనే శక్తిని కలిగిస్తుందో, సంతానాన్నిస్తుందో లైంగిక సమర్థతని పెంచుతుందో ఆ మహౌషధి... వెల్లుల్లికి దణ్ణాలు.



### ఇమ్యూనిటీ బూస్టర్ వెల్లుల్లి

కాశ్యపసంహిత వైద్యగ్రంథంలో 'లశునకల్పం' అనే అధ్యాయమే ఉంది. వెల్లుల్లి ఆయుష్షును పెంచుతుంది, ఊపిరితిత్తుల్లో పేరిన కఫాన్ని కరిగిస్తుంది. జీర్ణశక్తిని, బలాన్ని, లైంగిక శక్తిని పెంపొందిస్తుంది. ఈ కారణాల వల్లే ఆయుర్వేదం వెల్లుల్లిని అమృతంతో సమా నం అన్నది! జీవశక్తినిచ్చే రెజువెనేటర్ వెల్లుల్లి.

వెల్లుల్లి నోటిదుర్వాసనను తగ్గించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కొవ్వును నియంత్రిస్తుంది. దంతాలు, కండరాలు, గోళ్లు, వెంట్రుకలు బల పడేలా చేసి శరీర వర్ణాన్ని మెరుగుపరుస్తుంది. రక్తప్రసరణను, నాడీవ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే స్త్రీ-పురుషులలో సంతాన వ్యవస్థను బలపరచి సంతానప్రాప్తికి సహాయ పడుతుంది. మేధస్సు పెరుగుతుంది. కంఠస్వరం మెరుగవుతుంది.

పాలలో ఉడికించిన వెల్లుల్లి తాగితే ఆస్తమా తగ్గుతుంది. క్షయ, న్యుమోనియాలో కఫాన్ని కరిగించి శ్వాస సులభం చేస్తుంది. వెల్లుల్లి రసాన్ని వేడి నీటితో తీసుకుంటే ఉబ్బసం, దగ్గు, ఆయాసం తగ్గుతాయి.

### ఔషధంలా తినాలి!

వెల్లుల్లిని ఔషధంగా తీసుకున్నప్పుడే దాని ప్రయోజనాలు దక్కుతాయి. రోజుకు రెండు రెబ్బలు ఎక్కువలో ఎక్కువ మోతాదుఅంతకు మించకుండా ఉంటేనే ఆరోగ్యానికి మంచిది. మితిమీరితే ప్రయోజనానికి బదులు హాని కలుగుతుంది. బీ-కాంప్లెక్స్ మాత్ర రోజుకొక్కటి వేసుకుంటే బలం. అంతకన్నా ఎక్కువ మింగితే ఎలా ప్రమాదకరమో, అలాగే వెల్లుల్లి అతిగా తింటే గుండె, చర్మం, నరాలు, సంతాన యోగ్యత, లైంగిక సామర్థ్యానికి హాని కలిగించవచ్చు.

ఒక మనిషికి రోజుకు 1-2 రెబ్బల వెల్లుల్లి ఎక్కువలో ఎక్కువ మోతాదు. అంతకన్నా ఎక్కువగా తినవద్దనే సూచన! వంటకాల్లో వెల్లుల్లి తిననివారు భోంచేశాక 1-2 రెబ్బలు పొట్టు వలిచి, నమలకుండా మింగేయవచ్చు!

### అమృతమే కానీ...

దేవతల అమృతం భూమిపై చింది వెల్లుల్లి మొలిచిందని ఐతిహ్యం. అది అశుభ్రమైన చోట పడటాన దానికి దుర్వాసన ఏర్పడిందని కథ. సుగంధ ద్రవ్యాలలో వెల్లుల్లి ఉగ్రగంధి. మాంసంలోని దుర్వాసన తొలగించేందుకు ఉపయోగపడ్తుంది. కూరగాయలకు అలాంటి వాసనలేవీ ఉండవు కాబట్టి, శాకాహారంలో దీనికి అంత అవసరం లేదని భావించి శ్రోత్రియులు, శుద్ధ శాకాహారులు సాధారణంగా వెల్లుల్లి వాడరు. "వెల్లుల్లిం దిలపిష్టమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపగా" అంటూ వెల్లుల్లి వేసి వండిన తెలికిపిండిని విధవరాలు వడ్డిస్తుంటే తినాల్సి వచ్చిన దౌర్భాగ్యానికి బాధపడ్డాడు శ్రీనాథుడు.

నేటి కాలంలో విచిత్రంగా వెల్లుల్లి వాడకం మితిమీరింది. ఆఖరికి ఇడ్లీచట్నీలో కూడా వెల్లుల్లి కలిపేస్తున్నారు. రేపు ఇడ్లీలో వెల్లుల్లి కలిపినా ఆశ్చర్యం లేదు. అవధులు దాటిన వేలంవెర్రి ప్రమాదకరం. వెల్లుల్లి అతిగా తిన్న వ్యక్తుల శరీరం నుంచి వెలువడే గవులుకంపు ఇతరులకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. పౌర సంబంధమైన వృత్తుల్లో ఉన్నవారి కెరీర్‌ని కూడా అది దెబ్బతీస్తుంది.

వెల్లుల్లి మొదట ఔషధ ద్రవ్యమే! వంటిల్లు వెల్లుల్లికి సొంతిల్లు కాదు! 4,500 సంవత్సరాల క్రితం ఈజిప్టు పిరమిడ్ల నిర్మాణ కాలంలో కార్మికులంతా బలం, ఆరోగ్యం కోసం వెల్లుల్లి తప్పనిసరిగా తినాలని ఒక రాజాజ్ఞ ఉండేదట! అలా వంట గదిలోకి ప్రవేశించింది వెల్లుల్లి. ఆహార పదార్థాల్లో అత్యవసరం అయితేనే వెల్లుల్లిని చేర్చండి. కమ్మగా ఉండే వంటకాల సహజ పరిమళాన్ని వెల్లుల్లి కమ్మేస్తుంది. ఏ కూరతిన్నా వెల్లుల్లి రుచే! అందువలన కూర గాయల సహజ పరిమళాన్ని, రుచిని ఆస్వాదిం చలేకపోతున్నాం! అతి సర్వత్రా వర్జయేత్ కదా!

- డా. జి వి పూర్ణచందు, 9440172642

# పురుషుల కన్నా మహిళలకు నిద్ర కాస్త ఎక్కువ అవసరం.. ఎందుకంటే..?

నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

### మానసిక శ్రమ ఎక్కువ..

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

### సరిపడా నిద్ర పొందితేనే..

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

### నిద్రలేమి సంకేతాలు ఇవే..

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.



# “నిరుద్యోగుల కన్నీటి తెలంగాణ.!”

## “రాష్ట్రం సాధించాం. భవిష్యత్తు సాధించలేకపోయాం.!”



అచ్చునూరి కిషన్ ముదిరాజ్.
అనలిస్ట్ (విశ్లేషకుడు).
ములుగు జిల్లా.
ఫోన్ నెంబర్: 9000986761.



- “ఉద్యమ జ్వాలల్లో నినదించిన యువత – నేడు ఉద్యోగాల కోసం విలవిల.!”
- “నీళ్ళు..నిధులు..నియామకాలు – నినాదం నుంచి నిరాశ వరకు: తెలంగాణ నిరుద్యోగ యువత గుండె చప్పుడు.!”
- నిద్యోగుల గోడు వినని పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఎక్కడ.!?

హైదరాబాద్ , నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం కేవలం భౌగోళిక విభజన కోసం జరిగిన పోరాటం కాదు. అది ఆత్మగౌరవం కోసం, అవకాశాల కోసం, ముఖ్యంగా యువత భవిష్యత్తు కోసం సాగిన చారిత్రక ఉద్యమం. “నీళ్ళు, నిధులు, నియామకాలు” అనే మూడు పదాలు లక్షలాది మంది యువకుల ఆశలకు ప్రతీకలుగా నిలిచాయి. ఉద్యోగం వస్తుందని, తమ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని, తమ చదువుకు విలువ దక్కుతుందని నమ్మి అనేక మంది విద్యార్థులు ఉద్యమంలో పాల్గొన్నారు.

రాష్ట్రం ఏర్పడి దాదాపు పన్నెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా, ఆ ఉద్యమంలో పాల్గొన్న ఎంతోమంది యువత జీవితాల్లో మాత్రం ఆశించిన మార్పు కనిపించడం లేదనే వేదన నేడు ప్రతి గ్రామంలో, ప్రతి కోచింగ్ సెంటర్‌లో, ప్రతి నిరుద్యోగి ఇంట్లో వినిపిస్తోంది.

### ఉద్యమంలో విద్యార్థి – నేడు నిరుద్యోగి.!

ఒకప్పుడు తెలంగాణ కోసం ర్యాలీలు చేసిన యువకుడు, నేడు అదే తెలంగాణలో ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఉద్యమ సమయంలో డిగ్రీ చదివిన విద్యార్థి, ఇప్పుడు నలభై ఏళ్లకు చేరువవుతున్నా ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాడు.

ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లలో గడిపిన రోజులు, కుటుంబం పెట్టిన అప్పులు, తల్లిదండ్రుల త్యాగాలు... ఇవన్నీ ఒక్క ఉద్యోగం కోసం చేసిన పోరాటానికి నిదర్శనాలు. కానీ నోటిఫికేషన్లు ఆలస్యమవడం, పరీక్షలు వాయిదా పడటం, ప్రశ్నాపత్రాల లీకేజీలు, కోర్టు కేసులు, నియామక ప్రక్రియల్లో జాప్యాలు అనేక మంది యువతలో తీవ్ర నిరాశను మిగిల్చాయి.

### తల్లిదండ్రుల కళ్లలో కరిగిపోతున్న ఆశలు:

“ఇంకొకసారి పరీక్ష రాస్తాను” అని ప్రతి సంవత్సరం చెప్పే కొడుకు మాటలు వింటూ వృద్ధాప్యంలోకి వెళ్లిన తల్లిదండ్రులు ఉన్నారు. కొడుకు ఉద్యోగం వస్తే కుటుంబ పరిస్థితి మారుతుందని కలలు కన్న తల్లి కళ్లలో ఇప్పుడు ఆందోళన కనిపిస్తోంది. కూతురు ప్రభుత్వ ఉద్యోగం కోసం పదేళ్లు సిద్ధమై కూడా అవకాశాలు దక్కక పెళ్లి వయసు దాటిపోతున్న ఘటనలు అనేకం.

ఇంట్లో గోడలపై వేలాడుతున్న డిగ్రీ సర్టిఫికెట్లు, అల్మారాలో పేరుకుపోయిన కోచింగ్ మెటీరియల్, ప్రతి పరీక్షకు చెల్లించిన ఫీజుల రసీదులు – ఇవన్నీ నిరుద్యోగ యువత జీవిత పోరాటానికి మూగ సాక్ష్యాలుగా మిగిలిపోయాయి.

### నియామకాల నినాదం – కానీ ఉద్యోగం ఇంకా దూరమే.!

ప్రత్యేక రాష్ట్రం వస్తే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయని నమ్మకం కలిగింది. కొన్ని నియామకాలు జరిగినా, రాష్ట్రం ఏర్పడినప్పుడు ఊహించిన స్థాయిలో అవకాశాలు లభించలేదని అనేక మంది నిరుద్యోగులు భావిస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న అభ్యర్థుల సంఖ్య లక్షల్లో ఉండగా, ఖాళీల సంఖ్య మాత్రం వేలల్లోనే ఉండటం ఆందోళన కలిగించే అంశం. ఒక పోస్టు కోసం వందలాది మంది పోటీ పడుతున్న పరిస్థితి యువత భవిష్యత్తుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### నిరుద్యోగం కేవలం ఆర్థిక సమస్య కాదు:

ఉద్యోగం లేకపోవడం అంటే కేవలం ఆదాయం లేకపోవడం కాదు. అది ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే పరిస్థితి. కుటుంబ సభ్యుల ప్రశ్నలు, సమాజం చేసే పోలికలు, స్నేహితులు జీవితంలో ముందుకు వెళ్లిపోతుంటే కలిగే మానసిక ఒత్తిడి --- ఇవన్నీ నిరుద్యోగ యువతను లోపల నుంచి కుంగదీస్తున్నాయి.

చాలామంది యువకులు తమ కలలను వదిలేసి చిన్నచిన్న పనులు చేసుకుంటున్నారు. మరికొందరు ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు వలస వెళ్తున్నారు. ఇంకొందరు నిరాశతో పోటీ పరీక్షల ప్రపంచాన్నే విడిచిపెడుతున్నారు.

### తెలంగాణ యువత అడుగుతున్న ప్రశ్న:

రాష్ట్ర సాధన కోసం పోరాడిన తరం నేడు ఒక ప్రశ్న అడుగుతోంది: “నీళ్ళ కోసం పోరాటం ఫలించింది, నిధుల కోసం చర్యలు జరిగాయి, కానీ నియామకాల హామీ ఎప్పుడు పూర్తిగా నెరవేరుతుంది.?”

ఈ ప్రశ్నలో రాజకీయ విమర్శ కంటే ఎక్కువగా ఒక యువతరం ఆవేదన అని చెప్పవచ్చును. తమ జీవితంలోని అత్యంత విలువైన సంవత్సరాలను ఉద్యోగాల కోసం వెచ్చించిన లక్షలాది మంది యువకుల నిరీక్షణ ఇది.!

నిరుద్యోగుల గోడు వినని పట్టభద్రుల ఎమ్మెల్సీలు.!

**ఓట్లు అడిగేంత వరకే పట్టభద్రులా.!? గెలిచాక ఎమ్మెల్సీలు ఎక్కడ.!?**

ఎన్నికల ముందు పట్టభద్రుల గడపగడపకు వెళ్లి చేతులు జోడించిన నాయకులు, గెలిచిన తర్వాత అదే పట్టభద్రుల కష్టాలు, నిరుద్యోగుల కన్నీళ్లు కనిపించడం లేదా? అనే ప్రశ్న తెలంగాణ వ్యాప్తంగా వినిపిస్తోందని, ఓటు అడిగేటప్పుడు “మీ సమస్యలే మా పోరాటం” అన్న నాయకులు, గెలిచాక ఆ పోరాటాన్నే పక్కన పెట్టారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయని తెలంగాణ నిరుద్యోగ సమాజం అంటున్నది. పట్టభద్రుల ఓట్లతో శాసనమండలిలో అడుగుపెట్టిన ప్రజాప్రతినిధులు, అదే పట్టభద్రుల ఉద్యోగ సమస్యలపై ఎంత మేరకు నిలబడ్డారు? నిరుద్యోగ యువత కోసం ఎన్ని ఉద్యమాలు చేశారు? ఎన్ని సార్లు ప్రభుత్వాన్ని నిలదీశారు? అన్న ప్రశ్నలకు ప్రజలే సమాధానం వెతుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శకులు అంటున్నారు. నోటిఫికేషన్లు ఆలస్యమవుతున్నా, నియామకాలు నత్తనడకన సాగుతున్నా, నిరుద్యోగుల వయోపరిమితి దాటుతున్నా, లక్షల కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నా, పట్టభద్రుల తరఫున మాట్లాడాల్సిన నాయకుల మౌనం అనేక సందేహాలకు తావిస్తోందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని చెప్పవచ్చును.

ఎన్నికల ముందు “పట్టభద్రుల బిడ్డలం”... ఎన్నికల తర్వాత “రాజకీయ నాయకులం” అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు ఎంతకాలం సహిస్తారు? అనే ప్రశ్న ఇప్పుడు బలంగా వినిపిస్తోందని, పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవి అనేది రాజకీయ అలంకారం కాదని, నిరుద్యోగ యువతకు అండగా నిలబడాల్సిన బాధ్యత అని, ఆ బాధ్యతను విస్మరించి కేవలం పదవిని ఆస్వాదిస్తే ప్రజలు క్షమించరని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత ఒక్కటే ప్రశ్న అడిగే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది---“మా ఓట్లతో గెలిచిన మీరు... మా కోసం చేసింది ఏమిటి?”ఈసారి హామీలకు కాదు – పనితీరుకే మా ఓటు. ప్రసంగాలకు కాదు -- పోరాటానికే మా మద్దతు. పట్టభద్రులను కేవలం ఓటు బ్యాంకుగా చూసే రాజకీయాలకు యువత గట్టి సమాధానం చెప్పే సమయం అతి దగ్గరలోనే ఉందనే భావన వ్యక్తమవుతోందని విశ్లేషకుల అభిప్రాయం.

### ముగింపు:

తెలంగాణ ఉద్యమం చరిత్రలో ఒక మహోన్నత అధ్యాయం. కానీ ఆ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచిన విద్యార్థి, నిరుద్యోగ యువత జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పు కనిపించకపోతే ఆ చరిత్ర పూర్తి కాలేదు అనే భావన సమాజంలో పెరుగుతోంది.రాష్ట్ర సాధన కోసం వీధుల్లో నినదించిన గొంతులు నేడు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నాయి. అప్పట్లో “జై తెలంగాణ” అంటూ గర్జించిన యువత, ఇప్పుడు “మా భవిష్యత్తు ఎక్కడ?” అని ప్రశ్నిస్తోంది. తెలంగాణ ఏర్పడింది. కానీ తెలంగాణ నిరుద్యోగ యువకుడి కల మాత్రం ఇంకా నియామక ఉత్తర్వు కోసం ఎదురుచూస్తూనే ఉంది.

# సీషెల్స్ పర్యటనలో వృద్ధ తాబేలును చూడనున్న మోదీ



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
హిందూ మహాసముద్ర ద్వీపం సీషెల్స్‌లో వచ్చే వారం ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ పర్యటన వేళ ఆయన అక్కడ నేషనల్ బొటానికల్ గార్డెన్స్‌ను సందర్శించనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన అక్కడ ఓ వృక్షాన్ని నాటనున్నారు. భారత్, సీషెల్స్ మధ్య 50 ఏళ్ల దౌత్య బంధానికి ప్రతీకగా ప్రధాని మోదీ ఈ పర్యటన చేపట్టనున్నారు. సీషెల్స్ జాతీయ దినోత్సవ సంబరాల్లో మోదీ గౌరవ అతిథిగా పాల్గొంటారు. ఇక ప్రపంచంలో ప్రాణాలతో ఉన్న అతి వృద్ధ జంతువును కూడా ప్రధాని మోదీ దర్శించుకోనున్నారు. 1832లో పుట్టిన తాబేలును ఆయన వీక్షించనున్నారు. ఆ తాబేలు పేరు జోనాథన్. ప్రస్తుతం అది సుమారు 194 ఏళ్ల వయసు ఉంటుందని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అంచనా వేసింది. సుమారు రెండు శతాబ్దాలకు చేరుకున్న ఆ జంతువు ఎన్నో చారిత్రక సందర్భాలకు సాక్షిగా నిలిచింది. వయసు మీదపడినా ఆ తాబేలు మాత్రం ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. వెటర్నరీ డాక్టర్లు దాని ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారు. అయితే వయసు రీత్యా ఆ తాబేలుకు కంటి చూపు మందగించింది. వాసన గుర్తుపట్టే గుణాన్ని కూడా కొంత కోల్పోయినట్లు తెలుస్తోంది.

# వచ్చే ఏడాది ఆరంభంలో భారత్‌కు ట్రంప్

- ధృవీకరించిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- భారత్-యూఎస్ బంధం బలోపేతం అంటూ కితాబు




వాషింగ్టన్, నేటిధాత్రి:
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది ఆరంభంలో భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. ట్రంప్ భారత్ పర్యటన కోసం ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామని, ఈ ఏడాది చివర్లో తాను భారత్‌కు వచ్చి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షిస్తానని తెలిపారు. భారత్-అమెరికా మధ్య సంబంధాలు అద్భుతమంటూ కొనియాడారు. అధ్యక్షుడి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ఖరారు చేయడానికి ఈ ఏడాది ముగిసేలోపే తాను భారత్‌కు వెళ్తానని పేర్కొన్నారు.

రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రంప్ మొదటి భారత పర్యటన ఇదే కానుంది. అమెరికాకు భారత్ అత్యంత సన్నిహిత భాగస్వామి అని, ప్రధాని నరేంద్ర మోదీ-ట్రంప్ మధ్య మంచి అనుబంధం ఉందని మార్కో రూబియో తెలిపారు. దౌత్యపరంగా వారి బంధం చాలా ఉపయోగకరమన్నారు.

ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన జీ-7 సదస్సులో వాణిజ్య ఒప్పందం గురించి మోదీ-ట్రంప్ చర్చించారని రూబియో వెల్లడించారు. ఇరుదేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. ఇంధన సరఫరాను పెంచడానికి భారత్-అమెరికా కలిసికట్టుగా పనిచేస్తున్నాయన్నారు. చమురు శుద్ధి చేయగల సామర్థ్యం ఉన్న కొన్ని దేశాల్లో భారత్ కూడా ఒకటని పేర్కొన్నారు.


ప్రధాని నరేంద్ర మోదీపై రూబియో ప్రశంసలు కురిపించారు. తాను ఆయనకు అభిమానినని తెలిపారు. ప్రపంచ వేదికపై భారతదేశ స్థాయిని పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మోదీ భారత్‌ను ఒక ప్రపంచ శక్తిగా మార్చారని కొనియాడారు.

భారత్-అమెరికా బంధం ప్రస్తుతం ఎంతో బలంగా ఉందని మార్కో రూబియో పేర్కొన్నారు. వైట్ హౌస్‌లో ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రూబియో మాట్లాడారు. “వచ్చే ఏడాది ప్రారంభంలో అధ్యక్షుడు ట్రంప్ భారత్ పర్యటనకు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. అదే మా లక్ష్యం” అని చెప్పారు.

అలాగే అమెరికాకు భారత్ అత్యంత సన్నిహిత భాగస్వామి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఉన్న స్నేహం ద్వైపాక్షిక బంధాలను మరింత బలోపేతం చేస్తోందని వ్యాఖ్యానించారు. అలాగే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని కూడా రూబియో తెలిపారు. ఈ ఒప్పందం త్వరలోనే ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయని, దీనివల్ల భారత్-అమెరికా ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే క్వాడ్ దేశాల నేతల సమావేశం కూడా త్వరలో నిర్వహించాలని అమెరికా ఎదురుచూస్తోందని చెప్పారు.

# గుట్ట ఈవోగా మరో ఏడాది పాటు భవానీ శంకర్

## పదవీకాలాన్ని పొడిగించిన ప్రభుత్వం



యాదగిరిగుట్ట, నేటిధాత్రి:
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కార్యనిర్వహణ అధికారి భవానీశంకర్ మరో ఏడాదిపాటు కొనసాగనున్నారు. ఆయన ఈవోగా ఈ నెల 30న పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని మరో ఏడాది పొడిగించింది.

ఈవో పదవీకాలాన్ని పొడిగిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30న ఆయన పదవీ విరమణ పొందుతుండటంతో, ఆయన పదవీకాలాన్ని 2027 జూన్ 30 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. పదవీ విరమణ పొందే వరకు పొందిన వేతనంలో పింఛన్ మినహాయించగా మిగిలిన మొత్తాన్ని ఆధారంగా చేసుకుని వేతనాన్ని నిర్ణయించినట్లు తెలిపారు.

గతంలో గవర్నర్‌కు జాయింట్ సెక్రటరీగా పని చేసిన భవానీశంకర్‌ను దేవస్థాన ఈవోగా నియమిస్తూ ఈ ఏడాది జనవరి 17న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేయగా, అదే నెల 29న ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. తాజాగా మరోసారి ఆయన ఈవో పదవీకాలాన్ని పొడిగించారు. సమర్థుడైన అధికారిగా భవానీశంకర్‌కు పేరుంది.

## ఆదానీ లంచం కేసులో ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం కేసు

# ఉపసంహరణకు నివేదిక ఇవ్వాలని జడ్జి ఆదేశం



న్యూయార్క్, నేటిధాత్రి:
బిలియనీర్ గౌతమ్ అదానీపై నమోదైన హై-ప్రొఫైల్ లంచం కేసులో అమెరికా ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అదానీతోపాటు ఇతర నిందితులపై ఉన్న క్రిమినల్ ఆరోపణలను తక్షణమే కొట్టివేసేందుకు ఫెడరల్ జడ్జి నిరాకరించారు.

ఈ కేసును ఎందుకు ఉపసంహరించుకోవాలని అనుకుంటున్నారో తెలుపుతూ మరింత స్పష్టమైన, వివరణాత్మకమైన నివేదికను సమర్పించాలని అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్‌ను కోర్టు ఆదేశించింది. బ్రూక్లిన్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి నికోలస్ గరాఫిస్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

కేసును ఉపసంహరించుకోవాలంటూ మే 18న జస్టిస్ డిపార్ట్‌మెంట్ దాఖలు చేసిన పిటిషన్ చాలా క్లుప్తంగా, ఎలాంటి బలమైన కారణాలు లేకుండా ఉందంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కేసును ఎందుకు డ్రాప్ చేయాలనుకుంటున్నారో సరైన ఆధారాలు, కారణాలతో కూడిన నివేదికను జూలై 13లోగా కోర్టుకు సమర్పించాలని ప్రాసిక్యూటర్లను ఆదేశించారు.

భారత్‌లో సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఆమోదం కోసం ప్రభుత్వ అధికారులకు వందల మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వడానికి ప్రయత్నించారని, అలాగే అమెరికా ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టించారని గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీపై 2024లో అమెరికాలో కేసు నమోదైంది. అయితే ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ మొదటి నుంచీ తీవ్రంగా ఖండిస్తూ వస్తోంది.

మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసుపై మరింత సమయం, వనరులను కేటాయించలేమని పేర్కొంటూ కేసును పూర్తిగా ఉపసంహరించుకోవాలని జస్టిస్ డిపార్ట్‌మెంట్ భావించింది. జూన్ 24న అదానీ తరఫు న్యాయవాదులు కూడా ఈ కేసు అమెరికా అధికార పరిధిలోకి రాదని, లంచం ఇచ్చినట్లు నిరూపించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ కేసును అధికారికంగా కొట్టివేయాలని కోర్టును కోరారు.

అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం నుంచి పూర్తి వివరణ కావాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఈ క్రిమినల్ కేసు ప్రక్రియ ఇలా ఉండగా, దీనికి సమాంతరంగా నడుస్తున్న సివిల్ వివాదాల పరిష్కారానికి అదానీ గ్రూప్ అంగీకరించింది. ఇందులో భాగంగా గౌతమ్ అదానీ 6 మిలియన్ డాలర్లు, సాగర్ అదానీ 12 మిలియన్ డాలర్ల మేర సివిల్ సెటిల్‌మెంట్ కింద చెల్లించే ప్రతిపాదనలు కోర్టు అనుమతి కోసం వేచి ఉన్నాయి. ఇవి కాకుండా ఇరాన్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ దిగుమతులకు సంబంధించి అమెరికా ఆంక్షలను ఉల్లంఘించారనే ఆరోపణల పరిష్కారానికిగాను అదానీ ఎంటర్‌ప్రైజెస్ అమెరికా ట్రెజరీకి 275 మిలియన్ డాలర్లు చెల్లించడానికి ఒప్పుకుంది.

# ప్రజల్లో ప్రశ్నించే తత్వం చచ్చిపోయిందా?



డెస్క్, నేటిధాత్రి:
దృశ్యం సినిమాలో హీరో ఓ వ్యక్తిని చంపి మాయం చేస్తాడు. పోలీసు అధికారి కొడుకైన అతడి ఆచూకీ కోసం పోలీసులు ఎంతగా ప్రయత్నించినా పట్టుకోలేకపోతారు. శవాన్ని మాయం చేసినా గుర్తించలేకపోతారు. ఆధారాలు లేకుండా చంపేసి, పోలీస్ స్టేషన్‌లోనే పాతిపెట్టినా కనిపెట్టలేకపోతారు.

ఇప్పుడు అచ్చంగా ఇలాంటి కథే ఒకటి విజయవాడలో చోటుచేసుకుంది. సాయికృష్ణ కస్టోడియల్ డెత్ జరిగి దాదాపు నెల దాటినా ఆచూకీ కనిపెట్టడం లేదు. ఎందుకంటే మాయమైన వ్యక్తిపై రౌడీషీట్ ఉంది. అందులోనూ ఓ సామాన్యుడు. ఘనత వహించిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సాధించిన విజయమిది.

జగన్ హయాంలోనూ ఓ డాక్టర్‌ను పిచ్చోడిని చేసి చంపారు. పిల్లలు మాయం అయ్యారు. పట్టించుకోలేదు. ఇకపోతే సాయికృష్ణ ఏమయ్యాడో అన్న సందర్భంలోనే తునిలో జ్ఞానేశ్వరి అనే ఓ చిన్నారి కూడా మాయం అయ్యింది. ఇప్పటికీ ఆమె ఆచూకీ కనుక్కోలేకపోయారు.

నిజంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రజలు స్పందించడం లేదు. మనుషులు చస్తున్నా, మాయం అవుతున్నా సమాజం ఎందుకో నిస్తేజంగా మారిపోయింది. హక్కుల గురించి మాట్లాడే నేతల నోళ్లు మూతపడ్డాయి. ఆందోళన చేసేవారు కనిపించడం లేదు. ఎర్రజెండాల వాళ్లకు ఏమయ్యిందో కనిపించడం లేదు. పౌరహక్కుల కోసం అంటూ మాట్లాడేవారు మాయం అయ్యారు. అన్యాయాలు జరుగుతున్నా ప్రజలు ప్రశ్నించే శక్తిని కోల్పోయారు.

ఈ మధ్యే పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ వారు కూడా ఎక్కడా కిమ్మనడం లేదు. కొందరు ఆ మధ్య హైదరాబాద్‌లో తామంతా కాక్రోచ్ అంటూ బయలుదేరారు. విజయవాడలో కస్టోడియల్ డెత్‌కు గురయ్యాడంటూ సిట్ చెప్పినా సాయికృష్ణ వ్యవహారం గురించి ఒక్కరు కూడా మాట్లాడడం లేదు. రాజకీయ లబ్ధి కోసం వైకాపా నేతలు మాట్లాడినా అది పెద్దగా ప్రభావం చూపడం లేదు.

ఆంధ్రప్రదేశ్‌లో సాయికృష్ణ అనే వ్యక్తి ఇప్పటికీ కనిపించడం లేదు. పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తిని కొట్టి చంపేశారు. చంపితే శవాన్ని ఇవ్వాలి. కానీ శవాన్ని ఇవ్వలేదు. మాయం చేశారు. కాల్చేశారా, పాతరేశారా లేక కృష్ణానదిలో ఉన్న మొసళ్లకు ఆహారంగా వేశారా అన్నది తెలియదు. సిట్ మాత్రం కస్టోడియల్ డెత్ అంటూ కోర్టుకు నివేదించింది. అయితే మరి శవం ఏమయ్యిందనేదే ప్రశ్న.

విజయవాడలో తీవ్ర సంచలనం సృష్టిస్తున్న సాయికృష్ణ మిస్సింగ్ కేసులో, తన కుమారుడు సాయికృష్ణ చనిపోయాడని ధృవీకరిస్తూ సీఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని ఈ నెల 19న అతని తల్లి విజయలక్ష్మి సీపీ రాజశేఖర్‌బాబుకు ఫిర్యాదు చేసింది. పోలీసులు పట్టుకెళ్లినట్లు గుర్తించిన ఆమె, సాయికృష్ణ ఎక్కడున్నాడనే ప్రశ్నలకు తెరదించుతూ అతను చనిపోయాడని తన ఫిర్యాదులో ధృవీకరించినట్లు తెలుస్తోంది.

సీఐ నాగరాజు తన కుమారుడిని తన కళ్లెదుటే కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మే నెల మొదటి వారంలో సాయికృష్ణను పెండింగ్‌లో ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్‌తో కృష్ణలంక, మాచవరం పోలీస్ స్టేషన్లకు తీసుకువచ్చారని, కృష్ణలంక స్టేషన్‌కు తెచ్చాక సీఐ నాగరాజు “నీ కొడుకుని చంపేస్తాం... దండ రెడీ చేసుకో” అన్నారని ఆమె చెప్పుకొచ్చింది.

అయితే సీఐ నాగరాజు సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చి కోర్టులో హాజరుపరచలేదని, సాయికృష్ణను అక్రమంగా నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసి తీవ్రంగా కొట్టారని ఆమె ఆరోపించింది. సీఐ నాగరాజు కొట్టిన దెబ్బలకు సాయికృష్ణ చనిపోయాడని, లాకప్‌లో సాయికృష్ణను కొట్టినప్పుడు అరుపులు, కేకలు తాను విన్నానని ఆమె చెప్పుకొచ్చింది.

తన కొడుకుని తనతో పంపమని అడిగితే తనపై సీఐ నాగరాజు గట్టిగా అరిచాడని ఆమె ఆరోపించింది. దీంతో ఏం చేయాలో తోచక తన చెల్లెలు ద్వారా హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశామని, సాయికృష్ణ చనిపోయాడనే విషయం బయటపడుతుందనే భయంతో తన కుమారుడి శవాన్ని నామరూపాలు లేకుండా తగలబెట్టారని కూడా విజయలక్ష్మి ఫిర్యాదులో పేర్కొంది. సాయికృష్ణను చంపి ఆధారాలు లేకుండా చేసిన సీఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి డిమాండ్ చేసింది.

విజయలక్ష్మి ఫిర్యాదు ఆధారంగా సీఐ నాగరాజుపై అక్రమ నిర్బంధం, ఆధారాలు ధ్వంసం చేయడం, హత్య చేసిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు సాయికృష్ణ కస్టోడియల్ డెత్‌కు గురయ్యాడంటూ కోర్టుకు నివేదించారు.

ఈ కేసు ప్రత్యేక విచారణ బృందం అధికారులు, నిందితుడైన సీఐ నాగరాజు రిమాండ్ రిపోర్టును విజయవాడ రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు సమర్పించారు. చట్టవిరుద్ధంగా నిర్బంధించడం, పోలీస్ స్టేషన్‌లోనే దారుణంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, ఆపై ఆధారాలు దొరకకుండా శవాన్ని తగలబెట్టి మాయం చేయడం వంటి విషయాలను సిట్ నిర్ధారించింది.

పోలీసుల థర్డ్ డిగ్రీ వల్లే సాయికృష్ణ చనిపోయాడని, ఆ తర్వాత మృతదేహాన్ని సీఐ నాగరాజు వేరే చోటుకు తరలించి దహనం చేశారని రిమాండ్ రిపోర్టులో తెలిపింది. డిజిటల్ సాక్ష్యాలను సైతం మాయం చేయడంతో పాటు విచారణలోనూ సహకరించలేదని సిట్ కోర్టుకు తెలిపింది.

నిజంగా ఇంత జరిగినా సీఎం చంద్రబాబు పెద్దగా స్పందించలేదు. సిట్ వేసి మిన్నకున్నారు. ఓ మహిళ హోంమంత్రిగా ఉన్నా ఓ తల్లికి న్యాయం జరగలేదు. సాయికృష్ణ రౌడీషీటర్ అయితే కేసులు పెట్టి జైలుకు పంపాలి. కానీ ఉగ్రవాదిని చంపినట్లు చంపేశారు. తగలబెట్టేశారు. ఆధారాలు మాయం చేశారు.

ఇంత జరుగుతున్నా పోరాటాల గడ్డ బెజవాడ కిమ్మనడం లేదు. ఎర్రజెండా పార్టీల నోళ్లు మూతపడ్డాయి. దీనిని ఓ కేసుగా పెద్దగా ఎవ్వరూ పరిగణించడం లేదని తేలింది. దీంతో ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నారో కూటమి పెద్దలు చెప్పాలి.

ఓ వ్యక్తి కస్టోడియల్ డెత్ ఇప్పుడు సామాన్య వార్తగా మారడం విషాదం.

# హైదరాబాద్‌లో డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ

## భారత్‌కు కృతజ్ఞతలు అంటూ ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి



వాషింగ్టన్, నేటిధాత్రి:
భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ పక్కనున్న రహదారికి “డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ” అని పేరు పెట్టిన నేపథ్యంలో ఆయన స్పందించారు. “ఈ విధంగా గౌరవం పొందిన అమెరికా తొలి అధ్యక్షుడిని నేను. ధన్యవాదాలు భారత్” అంటూ ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక “ట్రూత్”లో పోస్టు చేశారు.

అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న హైదరాబాద్‌లో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ పక్కన ఉన్న రోడ్డుకు “డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ”గా నామకరణం చేశారు. ఆ ప్రత్యేక ఫలకాన్ని అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో కలిసి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు.

అమెరికాకు చెందిన కీలక టెక్ కంపెనీలు అయిన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్‌లు ఈ రోడ్డుకు దగ్గర్లోనే ఉన్నాయి. ఈ పేరు మార్పును తెలంగాణ ప్రభుత్వం భారత్-అమెరికా సంబంధాలకు గుర్తింపుగా, అలాగే హైదరాబాద్ అంతర్జాతీయ సాంకేతిక కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో తీసుకున్న ప్రతీకాత్మక నిర్ణయంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ ధన్యవాదాలు తెలియజేశారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01.
Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999